

# ఆనంద స్వరూపం

భాషలకందని భావమిది
అద్భుతానంద రూపమిది...

అనురాగాల కొలువు ఇది
అమృతానంద రూపమిది...

వెతల జీవులకు వెలుగు ఇది
సచ్చిదానంద రూపమిది...

ప్రేమను పంచే సన్నిధిది
పరమానంద రూపమిది...

ఎందరో జీవుల లక్ష్యమిది
శాశ్వతానంద రూపమిది...

జగమంతటికి జవము ఇది
జగదానంద రూపమిది...

ఎన్నడు వీడని బంధమిది
బ్రహ్మానందపు రూపమిది...

.... 'గురుకృప' నుండి

శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబాజీ కీ జై!

గురునితో ఋణానుబంధం - ఎన్నికనిస్తుంటే, గురునితో సంబంధం ఎరుకనిస్తుంది.
గురునితో అనుబంధం సాఫల్యతనిస్తుంది. గురుని ఎన్నిక, గురువు ఉన్నారన్న గురుతు
ఇవి రెండూ మన జన్మకు సార్థకతను, చరితార్థతను ఇస్తాయి.



# కృప

శ్రీరామనవమి సంచిక

## స్వధర్మం - సద్గురువే ధర్మం



# అనుగ్రహం

**గురుబంధువు :** గురూజీ! గురువు అనుగ్రహానికి మనమేమన్నా ప్రయత్నం చేయాలా? లేకపోతే గురువు అనుగ్రహమనేది ఎట్లా వస్తుంది?

**గురువుగారు :** అనుగ్రహానికి ప్రయత్నం చెయ్యక్కరలేదు. ఇచ్చిన అనుగ్రహాన్ని సరిగ్గా మనం అనుభవిస్తే చాలు.

అనుగ్రహము అని అంటే ఏమిటి? పట్టుకోవటం, గ్రహం, గ్రహించటం. ఆయన మనలని స్వీకరించాడు, ప్రేమతో స్వీకరించాడు. ఆయన ప్రేమతో స్వీకరించటం (accept) చేయటం అనేటువంటిది అనుగ్రహం అంటే. దానిని మనము accept చేసి ఆనందంగా ఉండటమే మనము చేయవలసింది. మనలని, మనలో ఉండేటువంటి లోపాలని అన్నింటినీ ఇంకేమీ ఆలోచించకుండా, మన నుంచి ఏమీ ఆశించకుండా మనల్ని స్వీకరించినటువంటి వాడు ఆయన. మనలను accept చేసాడు, మనలను అక్కున చేర్చుకున్నాడు అది అనుగ్రహమంటే.

**గురుబంధువు :** గురూజీ! అనుగ్రహమనేది one time జరుగుతుందా, లేకపోతే number of times మనకు వచ్చే దానిని బట్టి అనుగ్రహించారు అంటామా?

**గురువుగారు :** మనలో జరిగేటువంటి incidents చూసి మాత్రం ఒకసారి అనుగ్రహం అనుకుంటాం. అది అనుగ్రహం కాదు. అనుగ్రహం వల్ల వచ్చేటువంటిది.

పిల్లవాడికి ఒక ఆటవస్తువు ఇస్తే ఇది ప్రేమా! అంతకు ముందు లేదా ప్రేమ. నీలో ఉండేటువంటి ప్రేమని ఈ బొమ్మ కొనివ్వటం అనేటువంటి act ద్వారా express చేస్తున్నాం అంతే. అనుగ్రహం అనేటువంటిది బొమ్మ కాదు. బొమ్మ కొనివ్వడం కాదు. కొనిచ్చేదానికి వెనుకుండేటువంటి నీ attitude, అది అనుగ్రహం. అది బాబాకు మనపట్ల ఎప్పుడూ ఉంది. నువ్వు గుర్తించక ముందునుంచీ ఉంది. ఎన్నో జన్మలనుంచీ ఉంది. మనం కొంచెం లేటుగా గుర్తించాము.

## నిస్సహాయత – అనుగ్రహం

**గురువుగారు :** ఎవరు బాబా అనుగ్రహానికి అర్హుడు అంటే ప్రయత్నం చేసి ఇక నేను ప్రయత్నం చెయ్యలేను అని helplessగా feel అయినటువంటివాడు అర్హుడు. బాబా ఏమన్నారు "ఆకలిగొన్న జీవికి అన్నం పెట్టు". అన్నం పెట్టడానికి ఎవరు అర్హుడు అనంటే, ఆకలిగొన్నవాడు. మనకు ఆ ఆకలి కావాలి. మనకు మనం తీర్చుకునేటటువంటి నిస్సహాయత ఉండాలి. లేక ఏదో బాబాకు chance ఇచ్చినట్టుగా అన్నమాట. it's ok నేను చేసుకోగలను కానీ, నేను చేసుకుంటే నీవు బాధపడతావు గదా అన్నట్లుగా. గురువుగారు నవ్వుతూ... *(మిగతా 31వ పేజీలో)*

*(2వ తరువాయి)*



**గురుబంధువు :** బాబా అనుగ్రహం తర్వాత మన ప్రయత్నం, అది corelate చేసుకుంటున్నప్పుడు అంటే ఏది ప్రయత్నము? ఎంతవరకు ప్రయత్నం? అనుగ్రహం ఎక్కడి నుంచి start అవుతుంది? దానికీ, దీనికీ సంబంధం ఏమిటి?

**గురువుగారు :** ప్రయత్నం ఎందుకు చెయ్యాలంటే, ప్రయత్నం చేసుకోకుండా ఉండలేము కనుక. దానికి ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు. తప్పనిసరిగా ప్రయత్నం మనం చేస్తాము. ప్రయత్నం చెయ్యమాకు అని చెప్తే ఏమవుతుందనంటే, ప్రయత్నం చెయ్యకుండా ఉండడాని కోసంగా ప్రయత్నం జరుగుతుంటుంది. పిచ్చ tension పడిపోయి, ఇరవై నాలుగు గంటలూ దాని గురించి ఆలోచిస్తూ, అవుతుందో– కాదో, అసలు ఇదంతా ఉందో లేదో, అసలు బాబా ఇస్తారో–లేదో, ఇవ్వకపోతే నా కొంప మునిగిపోతుంది. ఇవి ఆలోచిస్తూ ఉంటాడు. ఈ ప్రయత్నం కంటే, ఆ ప్రయత్నం మేలు కదా! కాబట్టి ఆ ప్రయత్నం చేసుకోండి.

బాబా అనుగ్రహం వచ్చినపుడు ఎట్లా వస్తుందంటే, మన ప్రయత్నం మనం చేస్తూ ఉంటాం. ఆ పని అయ్యేటప్పటికి ఏమవుతుందంటే నువ్వు చేసిన ప్రయత్నాల్లో నుంచీ ఏమీ కాకుండా, ఎక్కడినుంచో ఊడిపడుతుందది. దీనికి దాదాపుగా related కాకుండా result వస్తుంది. అప్పుడు ఆ....ఇది బాబా ఇచ్చింది. ఇది బాబా అనుగ్రహం అని తెలుస్తుంది. మనం మామూలుగా అనుకుంటాం. దీనివల్ల అయిందేమో, నేను చేసిన ప్రయత్నం వల్ల అయ్యిందేమోనని. జాగ్రత్తగా ఆలోచిస్తే మాత్రం వీటికి related కాకుండా వస్తుంది. ఎందుకనంటే, ఎట్లా పెరుగుతుందనంటే, మన మనస్తత్వం ఎలా ఉంటుందనంటే ఒక తోటలోకి పోతున్నావు. ఓ చెట్టుకి మంచి మామిడికాయ ఉంది. ఆ మామిడికాయని కొట్టాలని రాళ్లు ఏరుకొని కొట్టావు. ఓ రాయి తీసి గురి చూసి వేసావు ఆ దెబ్బ మిస్సయిపోయింది. రెండోది వేసావు మిస్సయిపోయింది. మూడోది వేసావు మిస్సయి పోయింది. పది కొట్టేటప్పటికి పదో దెబ్బకి ఠాప్‌మని కిందపడింది. ఆ పండు ఒక దెబ్బకి పడిందా? పదో దెబ్బకి పడిందా? పది దెబ్బలకా! పది కాదుగా, ఒక్క దెబ్బేగా పడింది. ఒకే దెబ్బకు ఎందుకు పడలా? ఒకే దెబ్బకు–ఆ ఒక్క దెబ్బ పదోదెబ్బ అవటంతో పడింది. ఒకటే, కానీ పదోది. అంటే ఏంటి? బాబా అనుగ్రహాన్ని మనం పొందటం అనేటువంటి ఆ దెబ్బ పడేది ఒక్కసారే పడుతుంది. ఆయన ఒక్కసారే ఇస్తారు. ఈ లోపల ఆ పదోదెబ్బ ఆయన మీద అలా depend అయి, ఆ దెబ్బ అలా కొట్టేదానికోసంగా మనం చేసే ఈ ప్రయత్నాలన్నీ కూడా. నేను అందుకని అది పదోదెబ్బ అవటం కావాలి. మనకు అది పదోదెబ్బ అయినపుడు correctగా పడుతుంది. లేనప్పుడు ఒక దెబ్బ ఏసేసి, మన వల్ల కాదులే! మనకసలు correctగా గురే లేదులే అని వెళ్లిపోతుంటాం. లేదా తొమ్మిదిదాకా చేసి లాభంలేదు, మనకు బాబా అనుగ్రహం లేదు అని వెళ్లిపోతాడు. అది పది దెబ్బలు దానిమీద పడ్డం వల్ల అది ఊడింది అనేటువంటి impression కలుగుతుంది. ఒకటి చాల్లేదు దాన్ని పడగొట్టడానికి. పది రాళ్లు కొట్టేటప్పటికి తగిలినా రాలేదు అనే impression కలుగుతుంది. నిజానికి పది రాళ్లూ దానికి తగల్లా!

- downloads.saibaba.com నుండి సంగ్రహించబడింది.



## అనుభవాల ఆనందాలు... ఆ పాత మధురాలు

బహుశా... చాలా రోజులు అయి ఉంటుంది.
జ్ఞాపకాలను తడిమి చూసుకుని !!
గుండెలను తడి చేసుకుని !!
అనుభవాలు పంచుకుని !!
అనుభూతులు నెమరువేసుకుని !!

పైసా లేకుండా శిరిడీకి బయలు దేరినపుడు,
రైలులో బెర్తు దొరికినపుడు.
బస్సులో టిక్కెట్టు దొరికినపుడు
తొలిసారి బాబాను చూసినపుడు,
అడగని ప్రశ్నకు సమాధానం వచ్చినపుడు
అసలు ప్రశ్నలే లేకుండా పోయినపుడు,
ఆ పాదాలు పట్టుకున్నప్పుడు
ఆ నవ్వులు విన్నప్పుడు,
ఆయన ప్రేమగా పలుకరించినపుడు,
ఊదీ తీసుకున్నప్పుడు,
పరీక్ష పాసయ్యినప్పుడు,
ఉద్యోగం వచ్చినప్పుడు
వీసా దొరికినప్పుడు,
ఆరోగ్యం కుదుటపడ్డప్పుడు
ఆర్థిక పరిస్థితి బాగుపడ్డప్పుడు
దర్శనమప్పుడు,

మనల్ని మాత్రమే చూసారని అనిపించినపుడు
మనకోసమే ఆయన ఉన్నారని తెలిసినపుడు
గుండెల నిండా ఆయనే నిండిపోయినప్పుడు
ప్రతి శ్వాసలో ఆయన స్పర్శ
అనుభవమవుతున్నప్పుడు
ప్రతి శబ్దంలో బాబా నామం వినిపిస్తున్నప్పుడు
ప్రతి చూపులో ఆయన చూపే ప్రకాశిస్తున్నప్పుడు
ఈ జన్మకు ఇది చాలు అనుకున్నప్పుడు..
ఏమనిపించింది?
జీవితం ఎలా కనిపించింది?
సాయిపథంలో మన జీవితాలు..
అనుభవాల అక్షయపాత్రలు
ప్రతి అనుభవాన్ని అక్షరీకరించి,
అక్షరం చేసుకుందాం...
కలాలు కదిలిద్దాం.

మనకు ఉన్న అనుభవాలను... అందరితో పంచుకుందాం.
అందరిలో మనల్ని... మనలో అందరినీ చూసుకుందాం...

- గురుబంధువు 'భీమ్'



సంపుటి : 20
సంచిక : 2

ఏప్రిల్ 5
2017





# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...



ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి.
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీధిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞాన సౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.


- శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో

2 అనుగ్రహం - గురుకృప
4 పథగామి - గురుకృప
5 అనుభూతులు చిన్నవి... -సాయిశ్రీనివాస్
13 సమదృష్టి - శ్రీమద్భాగవతము
16 అసమానమైన సాయి మహిమ - శరశ్చంద్రికలు
21 దాసగణు - శ్రీబాబూజీ
23 గురుకృపాలహరి - గురుకృప
32 ఆనంద స్వరూపం - గురుకృప



నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు
GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి


ప్రపంచమను మహాసముద్రములో బాబా కథలను దీపములు దారి చూపును. అవి అమృతము కంటే తియ్యగా నుండి ప్రపంచయాత్ర చేయు మార్గమును సులభముగను, సుగమముగను చేయును. నా కథలను వినుము. వాటిని మననము చేయుము. నిధి ధ్యాసనము చేయుము అట్లయినచో నీవు భగవంతుని ఎల్లప్పుడూ జ్ఞప్తి యందుంచుకుని ధ్యానించెదవు. భగవంతుడు నీ ముందు ప్రత్యక్షమగును. ఎవరయితే నా లీలలలో మునిగెదరో వారికి జ్ఞాన రత్నములు లభించును. ...

ఇది శ్రీసాయి ఉచ్ఛిష్టం! వారి వాగ్రూప ప్రసాదం! దానిని స్వీకరించి ఆ మాటలను మననం చేస్తూ, ఆ ఆదర్శాలను ఆచరిస్తూ, వాళ్ళ వాళ్ళ జీవితాలను సంస్కరించుకుని, ఆయన పాదాల చెంత పువ్వుల్లా వికసించేందుకు ఆ జీవితాన్ని సద్వినియోగపరచుకోగల వివేకవంతులే ఆయన వాళ్ళు,.. ఆయనకు తగ్గ వాళ్ళు..

గురువు రూపం... ఆ దర్శనం. ఎన్నో జన్మలుగా వారికోసమే ఎదురు చూస్తున్నారని కూడా తెలియని ఎందరో అజ్ఞానుల ఆకలిదప్పులు దీర్చి ఆనందాన్నిస్తుంటే. గురువుమాటలు, వాటి మననం. ఆ ఆనందానికి ఆటంకాలను తొలగించుకుని, మాలిన్యాలను శుభ్రం చేసుకొనే సంకల్పాన్నిస్తుంటే.. గురువు చేతలు.. ఆచరణ.. వాటి మాటున ఆయన వ్యక్తిత్వం మనస్సులను శుభ్రపరచి కృతజ్ఞత నిండిన హృదయంతో వారి స్వస్వరూప దర్శనం చేయిస్తుంటే! గురువు లీలలు.. ఆ లీలల స్మరణం... స్మరణ మాత్రమున ముగ్ధమైన, శుభ్రమయిన ఆ హృదయాల్లో వారి అవ్యాజప్రేమ సరళిని గుర్తెరిగి ప్రేమ రగులుతుంటే! అప్పుడు ఇందరిలో –అందరిలో ఆయనకు సంబంధించినవారమనే ఎఱుక మేలుకోదా?

ఆయనను 5 1/2 అడుగుల దేహంగా చూసినప్పుడు, ఆయనంటే ఆయన రూపం. ఆయనంటే ఆయన మాట. ఆయనంటే ఆయన చేత.. ఆయనంటే ఆయన వ్యక్తిత్వం. ఆయనంటే ఆయనకు సంబంధించిన ప్రతీదీ. ఆ రూపమే చూపుకు మరుగైనప్పుడు, ఆయనకు సంబంధించిన ప్రతిదీ గతమైనప్పుడు, వారితో గడిపిన కాలమంతా జ్ఞాపకాల దొంతరలుగా మరలినపుడు, ఆ భాగ్యం, ఆ అనుగ్రహం మరలా ఎప్పుటికైనా కలుగునా? అని ఎవరికైనా హృదయంలో ముళ్ళై గుచ్చుకోకమానవు. కానీ వారితో గడిపిన అమూల్యమైన సమయం, వారి వద్ద విన్న అనుగ్రహ భాషణాలు, వారి వెంట





లెక్కలేని పూర్ణ కుంభాలతో, పూల అభిషేకాలతో, హారతులతో స్వాగతించారు. ఏడుమైళ్ళ పొడవున ప్రతీ అంతస్తులోనూ కొలువుతీరిన ప్రజాబాహుళ్యమంతా కులమతాలకతీతంగా స్వామివారికి కైమోడ్పులర్పించారు. స్వామివారు తమదర్శనంతో అందరినీ అనుగ్రహించారు. సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభమయిన ఈ వేడుక రాత్రి పదిగంటల వరకు సాగింది.

సర్వత్రా, సర్వజీవులలో నిండి ఉన్న దైవాన్ని దర్శించుకోవడం సాధ్యం కాక, మనిషి దైవాన్ని దేవాలయానికి పరిమితం చేసాడు. అలా పరిమితమైతే మనిషి పతనమవుతాడని దైవం గురువుగా జనబాహుళ్యంలోనే దైవంగా అవతరించాడు. దైవం జగద్గురువుగా నడిచివచ్చి ప్రతీ గడపకు చేరుకోవడం కంటే సంబరం, పండుగ ఏముంటుంది? శ్రీసాయినాధులు మసీదు నుండి చావడికి వెళ్ళే ఉత్సవం కళ్ళముందు కదులుతోంది. కేవలం వంద గజాల ఆ చిన్న ప్రాంతానికి భక్తుల మనోరథంపై కాలినడకన, ఆ సద్గురుచంద్రుడు ఉత్సవంగా వెళ్ళడం, వారి ప్రతీ అడుగు ఒక పండుగలా, వారి ప్రతీచూపు ఒక ఆనంద అంబరంలా సాగిన, సాగుతున్న క్షణాలు గుర్తొచ్చి ఆనంద తన్మయుని చేస్తున్నాయి.

మా గురుదేవులు శ్రీశరత్‌బాబూజీ సాయి పూజా మహోత్సవాలకు తెనాలి వేంచేసిన రోజులు మధురాతిమధురం. వారిని దర్శించిన జీవులు ధన్యం. వారి చరణాలు వేడిన వారి బ్రతుకులు నవ్యం. సాయిసామ్రాట్టును రథంపై ఆసీనులను చేసి శరశ్చంద్రమహారాజుకు పూర్ణకుంభంతో సాయిమందిరంలో స్వాగతించిన ఆ క్షణాలు ఆపాతమధురం. గురుచంద్రుడు మన చెంతకు రావడం కంటే సమున్నత ఆనందం ఏముంది చెప్పండి? దేవా! మా మనోమందిరంలోని మాలిన్యాన్ని శుభ్రం చేసి, శ్రద్ధా సబూరీలతో, మీకు భక్తి సింహాసనం వేసి, మాలోని కల్మషాలను దగ్ధం చేసి, సుగుణాలతో సుగంధ ధూపం వేసి, మీ లీలా వినోదాల పులకాంకిత పుష్పాలతో మాలధారణ చేసి, సర్వ జీవులపట్ల సమత్వభావనతో–చెంతకు చేరిన ప్రతీ జీవిని మీ చరణాలను చేర్చి, ఏకత్వభావనతో అర్చించి, జగత్తంతా మీ ప్రసాదమైతే మీ పట్ల 'ప్రేమ'తో నివేదించి, కడకు మేమంతా మీ చరణాల ధూళిగా, మిగిలాలని దీవించండి. సద్గురు చంద్రునకు జయము! సద్గురు భక్తులకు జయము! శుభం భవతు.




**గురువుగారు :** ప్రక్కన వ్యక్తిని అర్థం చేసుకోవడం ద్వారా, ఆదరించడం ద్వారా, సానుభూతి చూపించడం ద్వారా, వారి పరిస్థితిని అవగాహన చేసుకోవడం ద్వారా... ఇవి ఉన్నప్పుడు కోపం ఉండదు.

మూర్తీభవించిన ప్రేమస్వరూపులు, మహాత్ములు. సృష్టి యావత్తూ తమలో భాగంగానే దర్శించగలిగిన వారికి ద్వేషమెక్కడిది. మనిషి దైవంగా పరిణమించే క్రమంలో ఎన్నో అవరోధాలు అధిగమించాలి. అలాంటి అవరోధ ప్రధానమైనది క్రోధం-తన్నిరోధం ప్రేమ! జంబుకేశ్వరంలోని ఈశ్వర సన్నిధానం పంచభూత లింగములలో ఒక లింగస్వరూపము. ఇది జల లింగము. ఇక్కడి ఈశ్వరుని చుట్టూ సదా జలం. ఇక్కడి ఈశ్వరుని జంబునాధుడని, అమ్మవారిని అఖిలాండేశ్వరి అని కొలుస్తారు. అఖిలాండేశ్వరి రౌద్ర స్వరూపిణి అగుటచేత శంకరాచార్యులు అమ్మ ఆలయ ముఖ మండపమున కుమారుడైన గణపతిని ప్రతిష్టించారు. అమ్మ చెవి తాటంకములు శ్రీచక్ర సహితము చేయించి అలంకరించి శక్తిని కేంద్రీకరించారు. నాటి నుండి అఖిలాండేశ్వరి-అనుగ్రహ రూపిణి అయ్యి, అసంఖ్యాక భక్తజనులను ఆదుకొనుచున్నదని స్థల పురాణము. పరంపరాగతంగా అమ్మవారికి ఎప్పుడు కొత్త తాటంకముల ప్రతిష్ఠ చేయాలన్నను కంచి పీఠాధిపతులు ఆ కార్యక్రమమును నిర్వహించెడివారు. పరమాచార్యుల పూర్వాచార్యులు 1846వ సం॥లో ఆ కార్యక్రమమును నిర్వహించారు. ఆలయ అర్చకస్వాములు, అధికారులు 1920వ సం॥లో పరమాచార్యులకు నూతన తాటంక ప్రతిష్ఠకై విన్నవించడము-నిష్ణాణుతులైన బంగారు ఆభరణాల సంస్థలోని సుశిక్షితులైన శ్రామికులకు ఆ పని అప్పగించడము జరిగాయి. స్వామి వారి ఆధ్వర్యంలో నూతన శ్రీచక్ర సహిత తాటంకములు జంబుకేశ్వరం చేశాయి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకుని స్వామివారు తిరుచురాపల్లి చేరారు.

స్వామివారికి ప్రభుత్వ లాంఛనాలతో స్వాగత ఏర్పాట్లు చేయబడినాయి. నాటి కాలంలో రాజులకు, వైస్రాయిలకు, గవర్నర్ల కంటే ఎన్నోరెట్ల వైభవంతో స్వామి వారికి ఆహ్వాన అతిథి సత్కారం చేసారు. నగర మేయర్ నటేశ్ అయ్యర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక సుమారు ఏడుమైళ్ళ పొడవున నాదస్వరము, నాట్యబృందములు, అంబారీలు, భజనబృందాలు, ఒంటెలు, గుర్రపు బళ్ళు, సేవా బృందములు, వాద్యకారులతో ఎంతో వైభవంగా, యాత్రగా కొనసాగింది. స్వామివారిని పల్లకీలో విజయం గావించారు. అధికార, అనధికారులు, పెద్దలందరూ స్వామివారి పల్లకీ మోస్తూ






పరిగెడుతూ అమాయకంగా అడిగిన కోరికలు, సరదాలు. ఏదో శక్తి ఆవహించినట్లు తెలిసీ తెలియక వారి వెంట వేసిన అడుగులు, వారి పాదాల వద్ద జీవితానికి దిద్దుకున్న ఓనమాలు.. ఊహకు కూడా అందకుండా ఆ నేర్పరి నేర్పించిన పాఠాలు, సచ్ఛీలత సవ్వడించే అడుగులు, భావావేశాల భవ్యమయిన జీవిత ఘట్టాలు, హృదయాన్ని తాకే మానవీయ కోణాలు, అబ్బురపరిచే దివ్యత్వపు దర్శనాలు ఎవ్వరికైనా గతమైపోతాయా? జ్ఞాపకాలుగా మరలి పోతాయా ?
ఆయన ఇప్పుడు కనిపించకపోయినా, ప్రత్యేకంగా మాట్లాడకపోయినా – వారు ప్రసాదించిన ఆ సాంగత్యం. "నీవు ఆయన వాడివనీ, ఆయన నీ వారనీ" జీవితంలో జరిగే ప్రతీ సంఘటన ద్వారా వ్యక్తమవుతూనే ఉంటుంది. ఆ సాంగత్యం జీవితంలో మిళితమవుతోంది– జీవితాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది.


ఆయనవాళ్ళుగా జీవన ప్రస్థానం సాగించే క్రమంలో ఆ సాంగత్యం కొరవడిన క్షణమేది? అది ఇవ్వని అనుభవమేది? ఉదాహరణకు ఎవ్వరైనా, ఎవ్వరినైనా నిందిస్తూంటే... ఆ నిందించేవాడు ఆ నిందను భరించేవాడికి సేవచేసినట్లే! ఎందుకంటే మరొక వ్యక్తి మాలిన్యాన్ని నాలుకతో శుభ్రం చేస్తున్నాడు కదా! అలా మనం కూడా ఆ నిందించే వ్యక్తితో జతకట్టి నిందించకుండా బాబా బోధను గుర్తు చేస్తోంది కదా! ఎవ్వరైనా ఆకలిగొన్న వారు అన్నం పెట్టమని అడిగితే వాళ్ళని అదిలించకుండా, విదిలించకుండా బాబా బోధను గుర్తు చేస్తోంది కదా! అలా గుర్తిస్తూ, ప్రయత్నిస్తే ఆయనకు మనం కృతజ్ఞత చెప్పుకోగలం కదా! అలా గుర్తించాలి అనుకుంటే, అనుకుని ఆలోచిస్తే, ఆలోచించి విశ్లేషిస్తే, విశ్లేషించి ప్రశ్నించుకుంటే... సమాధానం ఎక్కడి నుండి మొదలయినా చివరకు "నీవు ఆయన వాడవు..." అనే అనుభవంతో ముగుస్తోంది. ఆ ప్రేమానుభవం ఇంకా ఇంకా చవిచూసాక ఆయనను వదిలి వెళ్ళగలిగేదెక్కడికి? ఆయనను ఆయన మాటలలో.. మాటల మాటున, చేతులతో చేతల చాటున, లీలలలో.. లీలల నేపథ్యంలో, రూపంలో.. రూపాతీతంలో దర్శిస్తూ, ఆస్వాదిస్తూ, అనుభవిస్తూ, ఆనందిస్తూ, ఆ ఆనందాన్ని అంటిపెట్టుకుంటూ మారే కొద్దీ ఆయన వాడిగానే ఇంకా ఇంకా మారిపోతూ – దానికి తగినట్లు స్పందిస్తూ, ప్రవర్తిస్తూ, వ్యక్తీకరిస్తూ జీవనం సాగించగలరు.

బాబాతో (పట్ల) అనుభవం ఉంటే అది వ్యక్తం అవడానికి మనసు తహతహలాడుతుంది! వ్యక్తం అయ్యే కొద్దీ ఆ అనుభవం ఇంకా ఇంకా పెరుగుతూ పోతుంది. అప్పుడు ఆయనెవరన్న దానికి



గురుతుగా, ఆయన నా వారు అనే అనుభవానికి వ్యక్తరూపంగా జీవితం సాగుతుంది. ఆ గురుతును గుర్తెరగడానికి, మఱుపులోకి పోనీయకుండా ప్రయత్నించడానికీ, ఆ గురుతులో నిలవడానికి బాబా అనుగ్రహించే సందర్భాలేమన్నా తక్కువా? మనం జారవిడిచిన సందర్భాలే ఎక్కువ! ఉదాహరణకు మన భావాలను తోటి సత్సంగ సభ్యులతో ఎలా వ్యక్తీకరిస్తున్నాము అని గమనించుకుంటే! మనల్నే మనం కేంద్ర బిందువుగా చేసుకొని అహం స్ఫురణతో వ్యక్తం చేస్తున్నామా? బాబా మాటలను జ్ఞప్తికి తెచ్చుకుని ఆనందభావంలో వ్యక్తం చేస్తున్నామా? గమనించుకోవచ్చు. మనం ప్రపంచంతో ఎలా వ్యవహరిస్తున్నాము? ఆయా సందర్భాలలో రాగ రోగాలు, ద్వేష దోషాలు, హీనభావాలే దృష్టికి వచ్చి నిన్ను రెచ్చగొడుతున్నాయా? లేక వాటి గుర్తింపు నీకు బాధ కలిగించి బాబా మాటలను గుర్తుకు తెచ్చి బయటపడేస్తున్నాయా? లేక వాటి గుర్తింపుకూడా నీకు కలుగకుండా ప్రేమకు మాత్రమే నీ మనస్సు స్పందిస్తోందా? గమనించుకోవచ్చు.

ఇంకా ఇప్పటికీ మనల్ని ఎవరైనా నిందిస్తే దెబ్బకు దెబ్బ తీస్తునే ఉన్నామా. అక్కడి నుండి వెళ్ళిపోతున్నామా? ఎవ్వరైనా ఒక్కమాట మాట్లాడితే మనం పదిమాటలు మాట్లాడి, ధారాళంగా చెత్తను ప్రోగేసుకుంటున్నామా? ఉపయోగపడే ఒక్క మాటయినా మాట్లాడుతున్నామా? ఎవ్వరైనా మనల్ని భిక్ష అడిగితే వాళ్ళపై కుక్కలాగా మొరుగుతూనే ఉన్నామా? మర్యాదగా చెబుతున్నామా? అలవాటుగా, సౌలభ్యంగా అబద్దాలు చెబుతూనే ఉన్నామా? గురువు ఇష్టప్రకారం వాటికి దూరమయ్యామా? ఏడాదికి ఓ సారి బూజులు దులుపుకునే పండగలు ఇంకా మన ఇళ్ళల్లో జరుగుతూ మన మనస్సుకు బూజులా పట్టుకుని వ్రేలాడుతూ దండుగలగానే ఉన్నాయా? మన ప్రయాణినికీ, లక్ష్యానికీ గురువు నిర్దేశించిన పండుగలుగా మారాయా? జ్యోతిషరాయుళ్ళు, ప్రశ్నల పరమహంసలు, చిలకజోస్యం చిదానందులూ, రంగురాళ్ళ తమ్ముళ్ళూ, వాస్తు, శకునం, అరిష్టం, శాంతిపూజలు, ఇంకా మన భవిష్యత్తును నిర్ణయిస్తూనే ఉన్నాయా? గురువే సకల ధర్మాత్ముడనీ, అన్ని కాలాలలో వారే ఆశ్రయమనీ తెలిసిందా? సత్సంగానికి ఇంకా అక్కరల కోసమే పోతున్నామా? ఆయన పట్ల ప్రేమకు వ్యక్తీకరణగా పోగలుగుతున్నామా? ఎన్ని కొలమానాలు, ఎన్నెన్ని ఉపమానాలు, ఎన్నో సంఘటనలు మనం గమనించుకోవాలే కానీ, దానికి తగ్గట్లుగా మార్చుకోవాలే కానీ ఇన్ని సమనామాలు వారికి. ఇన్ని విశేష రూపాలు వారివి. అన్నీ వారి ప్రమేయంతో – వారి ప్రేమమయంగా కనబడుతుంటే




ఇష్టం లేకపోతే అదీ నెమ్మదిగానే చెప్పు. అంతేగానీ ఎవరినీ ఎప్పుడూ కసరవద్దు, తిట్టవద్దు" తప్పు చేసిన నానాతో బాబా అన్నారు. "నా మాటలు వినని, లక్ష్యపెట్టని వాళ్ళతో నేనెందుకు మాట్లాడాలి?" అని. క్రోధం మనిషి మానసిక బలహీనత, అంతఃశత్రువు.

కానీ సద్గురు పథాన్ని, సద్గురు పదాలను ఆశ్రయిస్తే జయించలేనిది ఏముంటుంది? మద్గురుదేవులు శరత్‌చంద్రులు తమ అనుగ్రహభాషణంలో క్రోధాన్ని అవగాహనతో ఎలా అధిగమించాలో తెలియచేసారు.

**భక్తుడు :** మాకు ఈ కోపం, ఈ వేదన, ఈ వ్యధ అనుభూతం కానటువంటి ఆ స్థితికి మేము చేరుకోవడమెలా?

**గురువుగారు :** మీ హృదయంలో సద్గురువు రగిలించిన ప్రేమ ఉంటేనే అది సాధ్యమవుతుంది. మీ హృదయంలో ప్రేమ ఉన్నాక, మీరు చెడును చూడలేరు. వారిలో మీకు తెలియనితనం కనిపిస్తుంది. మీరు వారి కోపాన్ని అర్థం చేసుకొని వారి పట్ల సానుభూతి చూపుతారు. ఏసుక్రీస్తు ఏం చెప్పారు? ఆయనకు శిలువ వేయబడుతూ, చీలలు కొట్టి శూలారోపణ చేస్తున్న సమయంలో కూడా ఆయన ఏమన్నారు? "తండ్రీ, వారు చేస్తున్నదేమిటో వారికి తెలియదు, వారిని క్షమించండి". ఆయనకు గల వివేకం వలన, ఆ ప్రేమ వలన అంతటి సహనం సాధ్యమయింది. బాబా కూడా అలాగే ప్రతిస్పందించారు. ఆయన ఇలా అన్నారు. "పసిబిడ్డ కాలిపై మలవిసర్జన చేస్తే బిడ్డను నరుకుతామా, కాలిని నరుకుతామా?" లేదు, ఎందుకంటే ఆ పసిబిడ్డకు తను ఏం చేస్తుందో తెలియదు. అందుకనే మహాత్ములు దానిని ద్వేషంగా భావించరు. మన పిల్లలు ఏమైనా చేస్తే మనం దానిని ఎలా చూస్తాం? అటువంటి దృక్పథం రావడానికి మన హృదయం ప్రేమతో నిండిపోవాలి. మన హృదయంలో ప్రేమ పెల్లుబికి అది ప్రేమతో నిండిపోవాలి. అలా అయినపుడే అది సాధ్యమవుతుంది. అటువంటి ప్రేమ ఉన్నప్పుడు మిగతావన్నీ దానిని అనుసరిస్తాయి. ఏసుక్రీస్తు వారు చేస్తున్న దానిలో చెడును చూడనే లేదు.

**భక్తుడు :** మేము అటువంటి ప్రేమను అనుభవించే లోపల, ఇప్పటికే మాలో ఉన్న కోపాన్ని ఎలా ఎదుర్కోవాలి?



ధనుష్కోడిలో విజయం చేసినప్పుడు ఇంతకుమునుపు చెప్పినట్లు స్వామివారు ఖద్దరును మాత్రమే ధరిస్తూ, మిల్లుల్లో తయారైన దుస్తులను సముద్రంలో పారవేసి శ్రీమఠం ఉద్యోగులందరికి రెండువందల జతల ఖద్దరు దుస్తులను తమ చేతుల మీదుగా అందచేసారు. తమ జీవిత పర్యంతం ఖద్దరు మాత్రమే ధరిస్తామని ప్రతినబూనారు అంతేవాసులు. సాంఘిక స్థితిగతులు, దేశకాల పరిస్థితులు, స్వాతంత్ర్యోద్యమ సంగ్రామ ఆశయాలు ఇలా అన్నీ అంశాలపై స్వామివారికి చాలా స్పష్టమైన అభిప్రాయాలు ఉండేవి. ఇంతఃపూర్వం సంచికలో హరిజనులను స్వామివారు ఎలా ఆదరించారో చూసాము. ఖాదీ దుస్తుల ఆదరణతో సాంఘికస్థితుల పట్ల స్వామివారి దృక్పథాన్ని చూసాము. స్వాతంత్ర్యము పట్ల వారి ఆలోచనను రాబోయే శీర్షికలలో చూద్దాము. స్వామివారి ఈ పర్యటన కాలంలో జరిగిన క్రింది సంఘటన శ్రీసాయి చరిత్రను పునశ్చరణను చేసినట్లనిపిస్తుంది.

కొడైక్కనాలో పవిత్ర స్నానమాచరించి స్వామివారు దర్శనమిస్తున్న సమయమది. భక్త జనులతో ఆ ప్రాంతమంతా జనసంద్రమయి పోయింది. అదే సమయంలో అక్కడ ధనికులు, భూస్వాములు పేదలకు నూతన వస్త్రములకు కొంత ధనాన్ని దానం చేయ సంకల్పించారు. ఉన్నట్లుండి అక్కడ జనాల మధ్య కొట్లాట ప్రారంభమయి, ఒకరినొకరు త్రోసుకోవడం వల్ల ఒక భిక్షగాడు స్వామి వారికి అడ్డుగా నిలిచిపోయాడు. దీనిని జీర్ణించుకోలేని స్వామి భక్తుడైన ఒక పెద్దమనిషి ఒక చేతి కర్రతో ఆ భిక్షగాడిని కొట్టి గాయపరిచాడు. వెంటనే అంతేవాసులను అతనికి వైద్యం చేయించి పూర్తిగా స్వస్థత లభించేవరకు శ్రద్ధ తీసుకోమని ఆదేశించారు పరమదయాళులైన స్వామి. ఆ పెద్దమనిషిని మందలించారిలా! “నీకు శాస్త్రములు తెలుసు. భగవంతుడు నీకు జ్ఞానాన్ని, ధనాన్ని రెంటిని ఇచ్చాడు. వివేకంతో మసులుకోవడం తెలియాలి. సర్వజీవుల పట్ల దయను కలిగి ఉండి ప్రతికూల పరిస్థితులలో శాంతంగా ఉండటం అలవరచుకోవాలి. అన్నిటికన్నా మనిషికి ముఖ్యమైనది ‘క్రోధాన్ని’ అదుపులో ఉంచుకోవడం కదా!” స్వామి పాదాలపై పడి క్షమించమని వేడుకున్న ఆ సంపన్నుడు తర్వాతి కాలంలో మృదుస్వభావిగా మారి కాలగమనంలో సన్యాసాశ్రమ స్వీకరణ చేసి సత్యపథంలో సాగిపోయాడు.

బాబా మాటలు స్మృతిలో మెదులుతున్నాయి “నానా! ఎప్పుడైనా, ఎవరైనా నీ దగ్గరకు భిక్షుకుగానీ, మరే సహాయాన్ని ఆశించిగానీ అడగటానికి వస్తే నీకు చేతనైనంత సహాయం చేయి. ఇవ్వటానికి





వారినే జ్ఞప్తికి తెస్తుంటే ఇక దుఃఖానికి చిరునామా ఏది? ఆ ఆనంద స్వరూపుడే మ్రింగేసి ఉంటారు. ఆనందానుభవంలో ఏకం చేసేసి ఉంటారు. “నీవు ఆయన వాడవు” అన్న అనుభవాన్ని నీలో ఇంకా లోతుగా పదిల పరిచే ఉంటారు. అందరికీ వారి దివ్యత్వం గోచరిస్తూనే ఉంది. కానీ అనుభవంలోకి వచ్చేది ఎందరికి? మనం ఉండే సమాజాన్ని బట్టి మన పుస్తక జ్ఞానాన్ని బట్టి, మనం వినే మాటలను బట్టి ఆ దివ్యత్వం గోచరించవచ్చేమో! అనుభవంలోకి రావడానికి మాత్రం ఇటువంటి ఒక అడుగు అవసరం. మొత్తానికి వారు వేసే పది అడుగులే వారి అనుగ్రహం – అదే అసలు మర్మం. మనం వేసే ఆ అడుగే ప్రయత్నమంతా. సత్సంగాలు, సచ్చరిత్రల పారాయణలు, సద్గ్రంథ పఠనాలు, నామస్మరణ, జపాలు, లీలల చింతనం ఇంకా ఎన్నో – వాళ్ళ వాళ్ళ అవసరాన్ని బట్టి అన్నీ ఆ అడుగులో భాగాలే!

ఎవరైతే అంతటా ఉన్న నన్ను గుర్తించి, ఆ గుర్తింపుకు అనుగుణంగా మసలుకుంటారో, వాళ్ళు నాకు ప్రీతిపాత్రులు (నావారు) అన్న బాబా మాటలు వారి లీలల బోధగా ఆ లీలల వెనుక ఆయన అవ్యాజ ప్రేమను గుర్తించేవైపుగా, అనుభవించే తీరుగా మన అడుగులు సాగుతాయి. అలా ప్రతి సన్నివేశంలోనూ హరిని దర్శించగలిగితే తదనుగుణ వర్తనం మన నుండి సాగుతుంది. అప్పుడు నిన్ను ఎవరైనా పొగిడినా, తెగిడినా, మంచి చేసినా, చెడు చేసినా, నీ అనుభవంలో మాత్రమే నీవు ఆయన వాడవు అన్న గుర్తింపు కొనసాగుతూనే ఉంటుంది. ఆ అనుభవమూ పెరుగుతూనే ఉంటుంది. అంతా ఆయన లీలా రూపంగా, ఆయన రూపంగా కనబడుతూ ఉంటుంది.

దైవస్మరణ, దైవపూజ అంటే ఆ దైవీ లక్షణాలు మనలోనూ పెరగడం, ఉత్కృష్టమయిన, వికసించిన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడం, దానిని మనలోనూ దర్శించుకోవడం ఎంతో ముఖ్యం. అంతే కానీ మన కోరికలు తీరడానికి మాత్రమే పూజించడం కాదు. మనిషి దైవంగా పెరగడం బాబా మతం అని గురువుగారూ, హరిని స్మరించి నేను హరినయ్యాను అని బాబా! వాళ్ళ అనుభవాన్ని చెప్పింది.

మనిషి ఆ దైవత్వాన్ని పొందాలంటే ముందు జీవనయానం సరిచూసుకోవాలి. అలా సరిచూసుకోవడానికి మహాత్ముల లీలలూ, బోధలూ, వారి జీవన సరళి నుండి వ్యక్తమయిన వారి ఆదర్శం, వారి సచ్ఛీలత, వారి రాజీలేని నడవడి స్ఫూర్తినివ్వాలి. అది అంతా వారి అనుగ్రహ రూపమవ్వాలి.



బాబా వద్ద ధునిని చూస్తే అది ఎంతో నేర్పుతుంది. నిరంతర వేడి. ఎప్పుడూ ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండటం. నిరంతర వెలుగు – మార్గదర్శనం చేయిస్తుంది. ఇంకా స్పష్టం చేస్తుంది. అలాగే నడవడి సాగిస్తున్న మన జీవనమూ ఇతరులకు ఉపయోగపడాలి. మనల్ని కలవడానికి వచ్చిన వారిని మనలో కలిపేసుకోగలగాలి. మంటల్లో పడే వస్తువులలాగా! అదీ సాంగత్యఫలం.

కేవలం శ్రీరాముని దర్శిస్తూ తులసీదాసు, శ్రీకృష్ణుని గానం చేస్తూ మీరాబాయి, కాళీమాతను పూజిస్తూ రామకృష్ణులు, సాఫల్యాన్ని పొందలేదు. వీరంతా వాళ్ళ జీవనసరళిని, వారి ప్రేమమూర్తుల జీవన సరళితో ముడిపెట్టుకున్నారు. వారి చింతన, ప్రవర్తన, ఆ ప్రేమమూర్తుల దర్శనమనే అచ్చు నుండి పోతపోయబడ్డాయి. తత్ఫలితంగా ఆధ్యాత్మిక ఉన్నతిని పొందారన్నది అక్షరసత్యం.

భగవంతుడు తన నామాన్ని జపించి పూజలు చేసే వారికన్నా, వారి మాటను, బోధను అవగాహన చేసుకొని, లీలలనూ ప్రేమను గుర్తెరిగి ఆయన వాడిగా జీవనాన్ని సాగించగలిగిన వాడి వైపే చూస్తున్నారు. ఇట్టి ప్రయత్నమనే అడుగే సాధనా పథంలో, సద్గురు పథంలో మనలను పథగామిని చేసేది. అదే నిజమైన ఆధ్యాత్మికత.


**– గురుకృప**

### యువతరం దారి తప్పడానికి కారకులెవరు ?

**ప్రశ్న :** మాస్టరు గారూ! ఏమిటో ఈ మధ్య యువతరం మరీ వెఱ్ఱితలలు వేస్తోంది. ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో ఆ కుర్రవాళ్ళకే తెలియకుండా వుంది. కాబోయే పౌరులు కదా వీళ్లు! దేశ భవిష్యత్తు వీళ్ళ మీద ఆధారపడి వుంది కదా! వీళ్ళిలా పద్ధతి లేకుండా విచ్చలవిడిగా విధ్వంసకరంగా ప్రవర్తించడం చూస్తుంటే ఏమైపోతారా వీళ్ళు అనిపిస్తుంది. అసలు వీళ్ళు ఇలా ఎందుకు చెడిపోయారంటారు?

**మాస్టర్ ఇ.కె.:** మన పిల్లలు కనక చెడిపోయారు. చెట్టును బట్టికదా కాయలు ఉండేది? మనను బట్టి మన పిల్లలు ఉంటారు. యువతరం అని వాళ్ళకు వేరే నామకరణం చేస్తావెందుకు? తప్పించుకోవటానికి. అక్కడ వున్నది నీ పిల్లలు, నా పిల్లలు, మనలాంటివాళ్ళ పిల్లలు. వాళ్ళను అలా తయారుచేసింది మనమూ, మన ప్రవర్తన. మనం వాళ్ళపట్ల ఎలా ఉండాలో అలా ఉండటం లేదు కనుక వాళ్లు–వాళ్ళకెలా తోస్తే అలా ఉంటున్నారు. కోప్పడకు, ఒక చిన్నమాట అడుగుతాను. మన దగ్గరనుండి అంటే మనతరం నుండి పిల్లలు నేర్చుకోవలసినది ఏమి ఉందంటావు? కోర్టుల కెక్కడం నేర్చుకోవాలా? కులాల తగాదాలు నేర్చుకోవాలా? త్రాగుడు, జూదం నేర్చుకోవాలా? ఏం నేర్చుకోవాలి? నేర్చుకోవలసింది లేక, నేర్చుకోవలసినదేమిటో తెలియక అలా వీధిన పడుతున్నారు ఆ కుఱ్ఱవాళ్ళు. – *సంభాషణలు–సమన్వయాలు (డా।। మోపిదేవి కృష్ణస్వామి)*





నిరాడంబరం.. వారి దృక్పథం సద్గురు తత్త్వం వారి గమ్యం గురుచరణం. వారి లక్ష్యం సర్వజీవ సముద్ధరణం, ఆర్తత్రాణుల భవాబ్ధి సంతరణం. కాలం మారినా మూలం మారదు కనుక – 'నడయాడిన దైవం' విశ్లేషణతో మన 'సద్గురు' మూలాలకు వెళ్ళే ప్రయత్నం గురుకృప. గురుచరణాల స్మరణలో స్వామివారి చరిత్రలోనికి వెళ్దాం....

1922వ సం।। సుమారు ఒక నెల రోజులు మన్నార్‌గుడి చుట్టుప్రక్కల తమ యాత్రను కొనసాగించిన స్వామి, తిరుపెరుతురైలోని ప్రఖ్యాత శివాలయంలో తమ చాతుర్మాస్యమును చేపట్టారు. అరిమర్ధ పాండ్యుడు అనే రాజు వద్ద మణివాచకర్ అనే మంత్రి ఉండేవాడు. రాజు, కొన్ని కొట్ల విలువ చేసే బంగారు నాణెములను మంత్రికిచ్చి మేలుజాతి గుర్రాలను కొనమని ఆదేశించి పంపాడు. మణివాచకర్ ఆత్మనాధుని యొక్క భక్తిలో ఎంతగా మునిగిపోయాడంటే– ఈశ్వరుడు పదమూడు సంవత్సరాల బాలుడిగా ఆలయ వసరాలో దర్శనమిచ్చి జ్ఞానోపదేశం చేసాడు. మణివాచకర్ ఆధ్వర్యంలో శిల్పకళా ప్రావీణ్యము, భక్తికౌశలము ఉట్టిపడేట్లు ఆత్మనాధుని దేవాలయము పునరుద్ధరించబడింది. పరమాచార్యులు ఇక్కడ ఉన్నంతకాలము ప్రతీరోజు ఆత్మనాధుడు, యోగాంబిక, మణివాచకర్‌ల దర్శనం చేసుకునేవారు. చాతుర్మాస్య అనంతరం దేవాలయ అధికారులు, ప్రజలు, అందరూ స్వామివారి చరణ కమలాలకు అంజలి ఘటించిన పిదప విజయయాత్ర ముందుకు సాగింది.

స్వామి వారి విజయయాత్ర ఉప్పూరు మీదుగా రామేశ్వరం చేరింది. పంబన్‌నదిని దాటి రైల్వే బ్రిడ్జి మీదుగా స్వామి వారు రామేశ్వరం చేరారు. పొడవైన ఆ వంతెనను దాటేందుకు రైల్వే అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి స్వామి వారికి స్వాగత సత్కారాలను గావించారు. సముద్రస్నానము మరియు మందిర ప్రాంగణంలోని తీర్థాలలో పవిత్రస్నానమాచరించి శ్రీరామనాథస్వామి మరియు పర్వతవర్ధిని అమ్మవారిని దర్శించుకున్నారు స్వామి. ఆ సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు ధనుష్కోడిలో జరిగాయి. నవరాత్రి ఉత్సవ ముగింపు సమయంలో సముద్ర సంగమంలో స్నానం చేసి బుక్కులకు దానమిచ్చి సత్కరించారు స్వామి. దుందుభినామ సంవత్సరం కన్యామాసం పౌర్ణమి నాడు సాంప్రదాయానుసారంగా రామేశ్వర సముద్ర సంగమం వద్ద మట్టిని స్వీకరించారు. అలహాబాద్‌లోని త్రివేణీ సంగమంలో కలపడానికి.



సంఘటనల సమాహారాలే-సత్యద్రష్టలైన వారి సాలోచనలే, స్పష్టంగా వారు చూపిన బాటలే నిజమైన సచ్చరితలు, ఎదురయ్యే ప్రతీ ప్రశ్నకు సమాధానాలు. చెప్పక విడిచిన అంశమే లేని సమగ్ర సమన్వయాలు వారి సంభాషణలు. అవతారపురుషుల ఆగమనం, అందులో కొన్ని విశేషపాత్రలు, మరికొన్ని విశేష సంఘటనలు, మరిన్ని సులువైన జీవనమార్గాలు, అంతులేని ఆనందాతిరేకాలను వ్యక్తం చేసే లీలలు, అందులోని పాత్రలు, పాత్రధారులు అన్నీ ఈ జగత్తుకు బోధచేసేవే ! పాత్రలను చూసి వ్యక్తులకు పరిమితమయితే మిగిలేవి భావాలు. ప్రతీ పాత్రలోనూ, పాత్రధారిలోనూ సద్గురుని ఉనికిని దర్శిస్తే చేరేది వారి చరణాలు.


శ్రద్ధతో అధ్యయనం-అధ్యయన సారాన్ని మననం-హృదయగతం చేసుకుంటే అవి మనిషి దైవంగా మారే గాధలు. అంతులేని కోర్కెలా? అనుగ్రహకావ్యాలా? ఆలోచిద్దాం. కంచి పరమాచార్యుల వాణిని 'గురుకృప'తో పంచుకునే ప్రయత్నంలోని ఆంతర్యం ఒక్కటే! అధ్యయనం-మననం-గురుస్మరణం-స్ఫురణం-ఆచరణం-చివరకు ఆ 'చరణం'-ఇంతే! ఇంతకు మునుపు చాలా చోట్ల చదివినది, విన్నదే కదా! ఈ చరిత్ర. అవును

మరల నిదేల రామాయణంబన్నచో నీ ప్రపంచకమెల్ల నెల్లవేళ
తినుచున్న యన్నమే తినుచున్నదిన్నాళ్ళు తనరుచి బ్రదుకులు తనవిగాన,
చేసిన సంసారమే సేయుచున్నది తనదైన యనుభూతి తనదిగాన,

తలచిన రామునే తలచెద నేనును నా భక్తి రచనలు నావిగాన.. అన్నారు కవిసామ్రాట్టు విశ్వనాథ సత్యనారాయణగారు. 'నడయాడినదైవం' స్వామి! వారి ప్రతీ అడుగు ఒక పదముద్రే! మద్గురుచంద్రులు శరత్ గురుదేవుల అనుగ్రహంతో ఆపాత మధురాలను నవ్యంగా దర్శిద్దామన్న తలపే ఈ 'గురుకృపాలహరి! ఎందుకంటే చాలామంది నోట వింటుంటాం. 'కాలం మారింది కదండి.. మనం కూడా... అంటూ. నిజానికి మారింది 'కాలం' కాదు 'మనం'. 'కుక్షి' కోసం ఉన్నన్నాళ్ళు 'భుక్తి' ఉంది, 'భక్తి' కూడా ఉంది. కోర్కెలకు రెక్కలు వచ్చాయి. మనిషికి అన్నీ ఉన్నాయనుకున్న తర్వాత కూడా కన్నీళ్ళే మిగులుతున్నాయి. ఈ అగచాట్ల నుండి తప్పించడానికే సద్గురుచంద్రుల ఆగమనం. శ్రీసాయిబాబా, శ్రీచంద్రశేఖరులు, శ్రీశరశ్చంద్రులు వంటి అవతార వరిష్ఠుల చరిత్రను గమనిస్తే వాటి మూలాలు మాత్రం ఒక్క చోటికి చేరతాయి. వారి జీవనం




## అనుభూతులు చిన్నవి... ఆనందం పెద్దది... అనుగ్రహం గొప్పది.



గురుబంధువులకు నమస్కారం, సోదరుడు 'భీమ్' ఈ మధ్య కాలంలో సాంఘిక ప్రసార మాధ్యమం (వాట్సప్) ద్వారా పంపిన ఒక ఆలోచింప చేసే అక్షరపంక్తుల సమాహారం నాకు ఎంతో ప్రేరణ నిచ్చింది. శ్రీబాబూజీ -వారి పేరే ఒక ఆనంద ఉత్తుంగ తరంగం. వారు నాకు ఏమవుతారంటే ఏమో! ఏదైనా ఒక బంధంతో పోల్చుదామని చూస్తే వారితో ఉన్న అనుబంధం శిఖర సమానమవడంతో ఆ పిచ్చి పనికి నేను పూనుకోవడం లేదు. ఎంత చెప్పినా ఎవరినో తృప్తి పరచడానికే కదా ఆభావం ! కనుక అదికూడా నాకు వద్దు ! ఈక్రింది అనుభవాల నుంచి గురుబంధువులు గురువు గారితో ఉండే అనుబంధాన్ని, ఆనందాన్ని గుర్తు చేసుకుని జ్ఞాపకాలను తరచి చూసుకుంటే చాలు. భీమ్ మాటల్లో "సాయిపథంలో మన జీవితాలు.. అనుభవాల అక్షయపాత్రలు". ఈ జీవితమనే 'పాత్ర'లో వారి అనుగ్రహం 'అక్షయ' మైతే నేను వెళ్ళే ప్రతీ తావు ఆనందమేగా ! నిజానికి నేను చాలా అసూయాపరుడ్ని. సాయిపథంలో నా సోదరులకు శ్రీవారి పట్ల ఉన్న ప్రేమ, మరికొందరు సోదరులకు వారి పట్ల ఉన్న భక్తి, చూసి ఈషణ్మాత్రం నాకు లేకపోయనే అన్న దుగ్ధ చాలా ఉంది. నాకు శ్రీవారిపట్ల ఉన్న ఇష్టం ఏదో ఒకరోజు ప్రేమగా పుష్పిస్తుందని ఆశిస్తాను వారి అనుగ్రహంతో! సరే! ఈ ఉపమానాల కొలమానాలను కట్టిపెట్టి అసలు విషయానికొస్తాను. 'గురుకృప'లో చాలా మంది గురుబంధువుల అనుభవాలు పూర్వసంచికలలో వచ్చేవి. ఇప్పుడు వారు కూడా అనుభవాలను ప్రచురించడం లేదు. కారణాలేమిటో తెలియదు. అనుభవాలు చదివిన నేను అప్పుడప్పుడు అనుకునే వాడిని అయ్యో ! నాకు ఏ అనుభవాలు లేవే అని! ఇదిలా ఉంటే ఉద్యోగరీత్యా నేను భారతదేశంలోని అన్ని ప్రాంతాలకు తిరుగుతుంటాను. ఇదిగో గత సంవత్సర కాలంలో జరిగిన చిన్న సంఘటనలు- పెద్ద సంతోషాలు మీ ముందు.

### *శంకరాచార్య ఆలయం శ్రీనగర్*


2016వ సం॥ జనవరి 2వ తేదీ నుండి 7వతేదీ వరకు నేను శ్రీనగర్‌లో ఉండవలసి వచ్చింది. నిజానికి అది పర్యాటకులు వెళ్ళే సమయం కాదు. ఎందువల్లనంటే అత్యంత అల్ప ఉష్ణోగ్రతలు ఉండే నమోదయ్యే సమయం అది. సుమారు మైనస్ ఆరు డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది ఆ



సమయంలో. గురుదేవుల "సర్వవ్యాపి అయిన సాయికోసం శిరిడీ వెళ్ళాలా?" అన్న వ్యాసంలోని అంశాల ఆలోచనలతో నేను ఎప్పుడైనా ఒక ప్రఖ్యాత నగరానికి వెళితే అక్కడి మహాత్ముల సమాధిస్థానాలను తపోక్షేత్రాలను దర్శించడం చేస్తుంటాను. శ్రీనగర్‌లోని అతిపురాతన ఆలయాలలో శంకరాచార్యులు ప్రతిష్ఠించిన ఈశ్వరుని ఆలయం చాలా విశిష్ఠమైనది. క్రీస్తు పూర్వం 200 సం॥ల చరిత్ర కల్గిన ఆలయం ఇది. ఇప్పుడు కన్పించు ఆలయం 9వ శతాబ్దానికి చెందినదని చారిత్రకుల అభిప్రాయం. వెయ్యి అడుగుల ఎత్తులో ఉండే ఆలయం, అందులోని శివలింగం గొప్ప శక్తిక్షేత్రమని ప్రతీతి. గురుదేవుల లీలావినోదమేమంటే నేను ఇంతకు ముునుపు మంచుకురవడం ఎప్పుడూ చూడలేదు. ముందురోజు శ్రీనగర్ స్థానికులనడిగితే ఆ సంవత్సరం ఇంకా మంచుకురవలేదని చెప్పారు. నాకు గురుబంధువుల అనుభవాలు గుర్తొచ్చి–శ్రీవారు అనుగ్రహించాలే గానీ మంచు కురవడం ఎంతసేపు అనుకున్నాను.

తర్వాత రోజు పైన ప్రస్తావించిన శంకరాచార్య ఆలయానికి వెళ్ళడానికి బయలుదేరాను. ఉదయం నుండే మేఘావృతమై ఉన్న ఆకాశం మరింత చల్లబడడంతో మంచు కురవడం ప్రారంభమయింది. మెల్లగా ఆప్రాంతం మంచు దుప్పటి కప్పుకుంది. నా మనసు స్వామివారి ఆశీస్సులతో పరవశించింది. వేయిఅడుగుల పై శిఖరంపైన ఉన్న ఆ ఆలయ పాదపీఠం వాహనంలో చేరాక మరో మూడు వందలపైగా మెట్లు ఎక్కి వెళ్ళాలి. శిఖరారోహణ చేస్తున్నంతసేపు "సాయిబాబా.. సాయిబాబా" అనుకుంటూ ఇబ్బందిగానే పైకి చేరాను. ఈ మెట్లు ఎక్కుతున్నంతసేపు కాళ్ళకు బూట్లు ఉండడంతో ఇబ్బందిగా అనిపించలేదు. పైకి వెళ్ళాక మరో అరవై మెట్లు సుమారుగా ఎక్కవలసి ఉంటుంది. అక్కడికి చెక్క పాదరక్షలు ధరించి వెళుతున్న వారున్నారు. ఒకరిద్దరు అవి కూడా ధరించకుండా వెళ్ళి పెద్దపెద్దగా అరుస్తూ క్రిందికి వచ్చి నిప్పులకొలిమిలో కాళ్ళు కాచుకుంటున్నారు. చాదస్తమో, గౌరవమో తెలియదు కానీ నాకు పాదరక్షలు ధరించడం ఇబ్బందిగా అన్పించింది. శ్రీవారు చెప్పిన మంత్రం "సాయిబాబా... సాయిబాబా" అనుకుంటూ ఆలయం చేరాను పాదరక్షలు లేకుండానే! ఓ వంక ప్రకృతి పరవశం.. మరోవంక పరమేశ్వర దరహాసం.. ప్రతీక్షణం సద్గురు లీలా వినోద సంప్రాప్తం... ఆ సన్నిధానంలో కొంతసేపు సేదదీరి గురుదేవుల కరుణను నెమరు వేసుకుంటూ చల్లదనాన్ని మరిచి మెల్లగా గూటికి చేరాను. "కురిసిందిగా మంచు.. ఇక నా అనుగ్రహంలో తరించు" అన్న మాటలు లీలగా విన్పించాయి.






*(15వ పేజీ తరువాయి)* మనిషి చేస్తున్న అధర్మానికి జవాబు చెప్పి తీరాలి. అయితే, ఆ జవాబు చెప్పేటప్పుడు అతణ్ని ద్వేషించనక్కరలేదు. దుష్టుణ్ణి ప్రేమిస్తూనే శిక్షించవచ్చు. అతణ్ణి ద్వేషిస్తూ మనం దుష్టులం కానక్కరలేదు. దుష్టశిక్షణలో మన ప్రేమ మరింత గాఢత్వాన్ని సంతరించుకోవాలి. గాఢతరమయిన ప్రేమ, ధర్మసంస్థాపన కార్యక్రమంలో దేవదేవుని ఒకానొక ఉపకరణంగా మనను తీర్చిదిద్ది నిలబెడుతుంది. ఈ జీవిత క్షేత్రం నుండి పండి వస్తున్న సస్యాలివి."

**మనం ఇతరుల్ని ద్వేషిస్తున్నామంటే – మనం దుష్టులమే. ద్వేషించడం దౌష్ట్యం. – శ్రీమద్భాగవతము**

## గురుకృపాలహరి

సద్గురురాయా! జగద్వంద్యా ! కృపాసాగరా ! మీ కరుణయే ప్రాణవాయువుగా, మీ అనుగ్రహమే ఆధారముగా సాగిపోయే మా జీవితాలలో మీ ఎరుక సదా మాలో నిలిచేటట్లు దీవించండి. మాతాపితరులు జీవిగా ప్రాణమిస్తే మీ సన్నిధానమే మాకు జీవితమిచ్చింది. 'పిడకలేరుకోవడానికే' ప్రతీక్షణాన్ని వెచ్చించే మా అంతరంగాలు మీ అనుగ్రహ'తరంగాల' ప్రభావంతో శ్రీసాయినాధుని చరణాల చెంతను చేరేందుకు ఆయత్తమవుతున్నాయి. మేము 'ఒక్కడగు' వేయగలిగామా! లేదా! అన్న సందేహం తీరక మునుపే మీ పదిఅడుగుల పదముద్రలు మాకు ఎదురయ్యే ప్రతీ సంఘటనలోనూ ద్యోతకమవుతున్నాయి. "తత్వదర్శినులైన సత్పురుషుల యొక్క ప్రత్యక్షసన్నిధి లభించనప్పుడు, ఆ సద్గురుమూర్తుల దివ్య సన్నిధిని ప్రసాదించగలిగిన వారి జీవిత చరిత్రలు బోధనలను శ్రద్ధతో అధ్యయనం చేసి, ఆ అధ్యయన సారాన్ని మననం చేసి, దాన్ని హృదయగతం చేసుకోవడం కూడా "సత్సంగమే" అన్న మీ మాటలు ఉద్దీపనాలై మా శీల నిర్మాణంలో పునాదులుగా పాదుకొనాలని మమ్మల్ని ఆశీర్వదించండి గురుదేవా! మహాత్మా! తమ జీవితమంతా సాయి అనే సద్గురుతత్త్వమే 'ధర్మం'గా శోభిల్లింది. మీ ఆచరణలో, ప్రతి అణువు సాయిప్రసాదంగా వ్యక్తమయింది. 'ఎరుక' 'మరపు'ల గమనంలో మీ దివ్యలీలను అవగతం చేసుకోలేని క్షణాల్లో, తడబడుతున్న మా అడుగులను సరిదిద్దండి దేవా! శుష్క వేదాంతానికి చోటివ్వక, మనస్సు యొక్క సహజ స్వభావానుగుణంగా మనలను ఉద్ధరించే అవతార పురుషులు సద్గురుచంద్రులు. వారి అడుగుజాడలే మనకు అనుసరణీయాలు.




**భక్తుడు : ఝూడూ** అంటే ఏమిటి?

**గురువుగారు : 'ఝాడూ'** అంటే చీపురు. నిజానికి అదొక అంటరాని వస్తువు. సాధారణంగా ఎవరూ దానిని తాకరు. భారతదేశంలో, ఒకవేళ ఎవరైనా దానిని ముట్టుకుంటే వాళ్లు కనీసం కాళ్ళూచేతులన్నా కడుక్కోవాలి. ఇంట్లో అది ఒక అంటరాని వస్తువు. కానీ ఆ చీపురు మాత్రమే మసీదులోని బాబా పాదధూళినే కాకుండా, బాబా భక్తుల పాదధూళిని కూడా ప్రోగు చేసుకునే భాగ్యాన్ని కలిగివుంది. ఆ అదృష్టం, అవకాశం కేవలం చీపురుకు మాత్రమే వుంది. అందుకే ఆయన (దాసగణు మహరాజ్) దానిని ఎంచుకున్నారు. ఆ పాదధూళిని ప్రోగు చేసాక అది అక్కడే ఓ మూలన ఉంటుంది! ఎవ్వరూ దానిని తాకరు, అది అంటరానిది. అదీ (తను బాబా మసీదును ఊడ్చే చీపురునని) దాసగణు యొక్క వ్యక్తీకరణ – దీనిని ప్రతిరోజూ ఆరతిలో పాడుతారు. కానీ కొంతమంది, "ఆయనెందుకు ఆరతిస్తున్నాడు, నేనెందుకు ఇవ్వకూడదు? రేపటి నుండి నేను ఆరతివ్వాలి!" లేదా "ఇక్కడ ఇంతటి ముఖ్యమైన వ్యక్తిని నేను సత్సంగంలో ఉన్నప్పుడు, అతను ఆరతినివ్వడానికి ఆయననెందుకు పిలుస్తున్నాడు?" అనో అంటూంటారు.

మళ్ళీ "**అపనే మస్‌జిద్ కా ఝూడూ గణూ హై**" అని పాడుతుంటారు. అది ఎంత అర్థరహితమో కదా! అందుచేత ఆరతిని అర్థవంతంగా చెయ్యడానికి ప్రయత్నించండి! దాసగణు మహరాజ్ ప్రారంభంలో ఆచారాలు, సాంప్రదాయాలలో ఎంతో సనాతనభావాలు కలిగివుండేవారు. ఎంతగా అంటే – బాబా పాదాల వద్ద నుండి వచ్చిన పవిత్రజలాన్ని కూడా త్రాగలేదాయన. "నేను అగ్రకులానికి చెందిన బ్రాహ్మణుడ్ని. బాబా ముస్లిం" అని ఆయన అనుకున్నారు. ఇలా ఇంకా చాలా అడ్డంకులున్నాయి ఆయనకు. భారతీయ సమాజంలో (గడచిన కాలంలో) పాకీపని చేసేవారిని నిమ్నకులాలకు చెందినవారుగా, అంటరాని వారుగా భావించేవారు. వస్తువులన్నింటిలోకి పాకీపని చేసేవాళ్ల పనిముట్టు – ఊడ్చడానికి వాళ్లు వాడే చీపురు – అత్యంత అంటరాని వస్తువు. తరువాత ఆయన ఎంతగా పరివర్తన చెందాడంటే, ఏ మాత్రమూ ప్రాముఖ్యత లేని ఆ వస్తువు (చీపురు) తను కావాలనుకున్నాడు. కాబట్టి ఇంకో రకంగా చూస్తే, సంకేతంగా తనను తాను సమాజంలో పాకీపని చేసేవారితో పోల్చుకున్నారాయన. చూడండి ఆయన ప్రారంభంలో ఎలా ఉన్నారు, చివరికి ఎలా పరివర్తన చెందారు!!

*–శ్రీబాబూజీ, శరత్చంద్రికలు జనవరి* **2012**





***శబరిమల అయ్యప్ప సన్నిధానం***

జూన్ నెలలో చెన్నైలో పని ఉండడంలో ఆ పని చూసుకుని, శనివారం అవ్వడం, మరల నాకు కొచ్చిన్‌లో సోమవారం పని ఉండడంతో శనివారం సాయంత్రం చెన్నై నుంచి రైలులో ప్రయాణిస్తున్నాను. నాకు సోమవారం ఉదయం పని మొదలవుతుంది. సరే! శీతల తరగతిలో ప్రయాణం అవ్వడం ప్రక్కనే అయ్యప్పలు వెళుతుండడం చూసి ఒక ఆలోచన వచ్చింది. ఆదివారం ఉదయం చేరే నేను సోమవారం ఉదయానికి తిరిగి రాగలిగితే అయ్యప్ప సన్నిధానం దర్శించుకొద్దామా? అని ఒక ఆలోచన. నా ప్రక్కన ఉన్న 'అయ్యప్ప'ను అడిగాను ఆంగ్లంలో–ఆయన రెండు ప్రశ్నలకే మీ మాతృభాష ఏమిటని అడిగారు! 'తెలుగు' అని చెప్పడం అక్కడే ఉన్న ఒక తెలుగు కుటుంబం వెంటనే మాది 'కాకినాడ'. మేము సన్నిధానానికి వెళుతున్నాము. మీకు అభ్యంతరం లేకపోతే మాతో రండి అనడం జరిగిపోయాయి. అపరిచితులతో ప్రయాణమా ? అందునా యాత్రా? అయిష్టంగానే తలవూపాను. ఎప్పుడూ స్వతంత్రంగా ఉండే నేను, వారితో పాటు రైలు నిలయంలోనే కాలకృత్యాలు తీర్చుకుని వారితో పాటు కారులో శబరిమలకు పయనమయ్యాను. మొత్తం ఐదుగురు కుటుంబ సభ్యులు–ఇద్దరు అన్నదమ్ములు, వారి ముగ్గురు యువకులైన పిల్లలు. కారు ప్రయాణం మొదలైన అర్ధగంటలో కుంభవృష్టిగా వాన మొదలయ్యింది. పంబానది చేరామేగానీ వర్షం తగ్గలేదు. సరే! వారితో పాటే స్నానం చేసి తలపై ఒక కవరును అచ్ఛాదనగా శబరిగిరి ఎక్కడం ప్రారంభించాము. శారీరక శ్రమకు అలవడని నేను ఇబ్బందిగానే ఎక్కుతూ నాకు తెలిసిన స్మరణ "సాయిబాబా... సాయిబాబా" అంటూ అడుగులేస్తున్నాను.


పాపం! ఈ సంఘటన ఆ కుటుంబం ఊహించింది కాదు! ఆ సమయానికి వ్యక్తం చేయకపోయినా వాళ్ళ మనసులోనే అనుకుంటూ వారిలో వారు చెప్పుకుంటున్నారు. ఎక్కేది శబరిగిరి చేసేది సాయిబాబా నామఝరి ఏమిటిది అని! వెళుతున్న కొద్దీ వర్షం మూలంగా ఇబ్బందిగా మారింది. వాళ్ళలో ఒకతను నాతో అన్నాడు "పన్నెండేళ్ళ నుండి వస్తున్నా! ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు మాకు!" అంటూనే "మనం శబరిగిరి ఎక్కుతున్నాం కదా! మీరు సాయిబాబా సాయిబాబా అంటూ ఉన్నారేం". అని "నీకేమో వేరే నామస్మరణ రాదు, కొంత సమయానికి నాతో మాట్లాడటం కూడా మానేసారు వాళ్ళు. మొత్తానికి సన్నిధానం చేరి "క్యూ లైన్లో నిలబడ్డాము. సాయంత్రం 4.30



గం.లకి సుమారు ఇరవై వేల మంది భక్తులుంటారేమో! వర్షం తగ్గడంతో ప్రకృతిని ఆస్వాదిస్తూ దర్శనానికి ఎదురుచూస్తున్నాను. చాలా చాలా చిన్న సన్నిధానమది. ఆ కాస్త ప్రదేశంలోనే మూడు లైన్లు. అయ్యప్పకు దగ్గరగా ఒకలైను, కొంచెం ఎత్తులో మరొకటి, మరికొంచెం ఎత్తులో మరోకటి! బహుశా పది సెకన్లు దర్శించుకోవచ్చేమో! ఖచ్చితంగా సన్నిధానం చేరామో లేదో గలభా మొదలయ్యింది. ఆరతి ప్రారంభమయింది. చకచకా లాగేస్తున్నారు భక్తులను అంగరక్షకులు. ఐదుగురు కుటుంబసభ్యులలో ఇద్దరిని ముందుకు-ముగ్గురిని వెనక్కు తోసేసి నా మెడగట్టిగా పట్టుకుని, జట్టు పట్టుకు లాగి స్వామి సన్నిధిలో ముందు పడేసాడు అక్కడి అంగరక్షకుడు. లిప్తపాటులో ఏం జరిగిందో అర్థంకాలేదు కానీ, నేను మాత్రం స్వామి వారి హారతిలో ఎదురుగా ఉన్నానని అర్థమయింది. ఉన్మత్తమో! ఉన్మాదమో తెలియదు కానీ శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై! సద్గురు శ్రీసాయినాధుని శరద్బాబూజీకీ జై అని అరుస్తూ ఉండిపోయాను. హారతి అయ్యే వరకు ఆ ప్రాంగణంలో ఉండిపోయాను అలా అరుస్తూనే. (సుమారు 6 నుండి 9 నిమిషాలు) ఆరతి అయ్యాక అక్కడ మూలతంత్రి (ప్రధాన అర్చకుడు) చిన్న అరటి ఆకులలో స్వామి విభూది, పుష్పాలు, గంధం, ఉంచి అంతరాలయంలో వారికందరికి ఇచ్చారు. బయటకొచ్చి తన చేతులో ఉన్న చివరి ప్రసాదాన్ని నా చేతిలో ఉంచి వెళ్ళిపోయారు. నాకు ఆనందంతో కళ్ళనీళ్ళు ఆగలేదు. దర్శనమే దుర్లభమనుకుంటే సర్వమంగళ హారతులతో సన్నిధానంలో ఆశీర్వాదం. నాలో ఏ విశేషమున్నదని ఈ ఆశీర్వచనం నిజానికి నాకు అయ్య అప్ప అన్నీ నా స్వామే! ఈ క్షేత్ర సందర్శనం శ్రీవారు నాలో పాదుకొల్పిన గౌరవభావం అంతే!! స్వతహాగా బాగా ఎక్కువ మాట్లాడే నా నోరు మూగపోయింది ఈ సంఘటనతో! నేనెంత మూగపోయానో నాతో వచ్చిన కుటుంబ కూడా అంతే! గిరిపై నుండి అవరోహణ ఆరంభమయి క్రిందికొచ్చేవరకు ఒక్కమాట కూడా లేదు. అల్పహారం స్వీకరించే సమయంలో వాళ్ళలో పెద్దాయన నా దగ్గర కొచ్చి ఇలా అన్నారు. "మీతో అన్నది నిజమే! వర్షం మూలంగా ఇంత ఇబ్బంది పడిందిలేదు. "కానీ ఇంతకు మునుపు ఇలా మెడపట్టి స్వామి చెంత కూర్చొబెట్టుకుని మరీ దర్శనమిచ్చింది చూడలేదు" అని. కన్నీళ్ళు ఆగలేదు **"చేరింది శబరిగిరి-గురు అనుగ్రహమే సిరి"** అయ్యప్ప సన్నిధానికి సద్గురు సన్నిధానం నుండి తంతి వెళ్ళినట్లుంది అని నవ్వుకున్నాను. "నాలోనేను" (ఇంకావుంది).

*-సాయిశ్రీనివాస్*






బాబా సాన్నిధ్యంలో పూర్ణమైన సంతృప్తిని పొందడం వలన బాబా వాచా బోధించలేదని ఎవరూ కొరతగా భావించలేదు. దాని (బోధ) కోసం కొరతలేదు. మన అసహాయతను తొలగించుకొని ఆ ఆనందానుభూతిని పొందడానికి బోధ అవసరమవుతుంది. కానీ బాబా సన్నిధిలో ఆనందానుభవం దానంతటదే అనుభవమయినపుడు మిగతావాటి అవసరమేముంది?

***- శ్రీబాబూజీ, శరశ్చంద్రికలు జూన్ 2011***

## దాసగణు

నువ్వు గొప్ప పేరున్న వ్యక్తివి (వి.ఐ.పి.) కావచ్చు, చాలా చాలా పేరున్న వ్యక్తివి (వెరీ వెరీ వి.ఐ.పి.) కావచ్చు-కానీ సాయిభక్తునివి కాలేవు. ఆ అహంకారరహిత భావన లేకపోతే ఒక భక్తునివి కాలేవు!! కబీరు, "మే రామ్ కా కుత్తా హూ!" అంటే "నేను రాముని కుక్కను" అంటాడు. ఆయన్ని ఆయన దానితో (కుక్కతో) పోల్చుకున్నాడు, ఆయన తన రామునితో తన సంబంధాన్ని అలా చెప్పుకున్నాడు. కానీ మనకు బాబా ఫోటోకు రెండుమూడు సార్లు నమస్కారం చెయ్యడం కూడా సమస్యే! "బాబాను ఒక స్నేహితునిగా ఎందుకు చూడకూడదు?" అని అడుగుతాం. నిజానికి కబీరు రామునికి స్నేహితునిగా ఉండి ఉండవచ్చు. కానీ ఆయన తనను రాముని కుక్కగా చెప్పుకున్నాడు. ఓ కుక్కలాగా! కుక్కకు ఒక బిస్కెట్ వేస్తే తోక ఊపుకుంటూ వెళుతుంది, ఎప్పుడూ నీ చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. అది కేవలం ఒక్క బిస్కెట్ కోసమే కావచ్చు. అలా భావించండి! "అతను నాతో అలా మాట్లాడాడు, నాకు కోపం తెప్పించాడు లేదా ఇతను నన్ను కొంచెం అగౌరవంగా చూసాడు!" అని ఎప్పుడూ ఇటువంటి అహంకార ధోరణి కలిగి ఉండవద్దు. ఇటువంటి విషయాలను పట్టించుకోవద్దు. మనం ఇక్కడికి ఎందుకు వచ్చాం? దాని మీద దృష్టి పెట్టండి! అహాన్ని గౌరవించడం లాంటి విషయాలు అక్కడ ఉండకూడదు. మీరు శిరిడీలో వున్నా, బాబా ఫోటో ముందరున్నా అలానే భావించండి. ఆ భావం మీలో కలగాలి. దాసగణు మహారాజ్ "అపనే మస్‌జిద్ కా ఝాడూ గణూ హై" ("గణూ నీ మసీదును ఊడ్చే చీపురు") అన్నాడు. ఎంత చక్కని వ్యక్తీకరణ అది! ఆయన ఎన్నడూ బాబాకు ఎప్పుడూ ప్రక్కనే నిలబడుండే వ్యక్తిగత కార్యదర్శి కావాలనుకోలేదు, ఒక చీపురు కావాలనుకున్నాడు! ఆ భావం నాకెంతగానో నచ్చుతుంది. కబీరు దానిని ఒక రకంగా వ్యక్తం చేశాడు. దాసగణు ఇంకో రకంగా వ్యక్తం చేశాడు.




పుణ్యక్షేత్రాల సందర్శనాన్ని మరియు తీర్థాల మహిమను ఎంతో గొప్పగా వర్ణించేవారు. నాకో సందేహం కలిగింది : మహాత్ములు ఎందుకు క్షేత్రాలను దర్శించేవారు? పరిపూర్ణత్వాన్ని పొంది తమ చరమలక్ష్యాన్ని చేరుకున్న మహాత్ములకు తీర్థాలకు వెళ్ళవలసిన అవసరమేముంది? పురాణాలలో ఎందరో మహాత్ములు తీర్థాలను, క్షేత్రాలను సందర్శించుకోవడం చూస్తాం. వాళ్లకు అలా చేయవలసిన అవసరం ఏముంది? వారికి పవిత్రత వృద్ధిపరచుకోవలసిన అవసరముందా? అంతకు మించిన పవిత్రత ఏముంది? లేక వారి పవిత్రతకు మెరుగులు దిద్దుకోవాల్సిన అవసరం వుందా? (గురువుగారు నవ్వుతూ) ఎందుకని? నేను ఓరోజు ఆరుబయలు ప్రదేశంలో వున్నప్పుడు దీనిని గురించి వివిధ శ్లోకాలలో, వివిధ పురాణాలలో చెప్పబడిన వివిధ ఉదంతాల గురించి ఆలోచిస్తున్నాను. ఇంతలో హఠాత్తుగా పెద్దగా గాలి వీచింది. అప్పుడు ఎవరో వేరుశనగకాయలో లేదా మరేదో పొట్లాం కట్టి వాడిపడేసిన బాగా పాతదైన కాగితం ఒకటి అలా ఎగిరి వచ్చి నా ముఖానికి తాకింది. నేను దానిని తీసుకొని విప్పి చూసాను. అది నారదభక్తిసూత్రాలలోని ఒక పేజి. సరిగ్గా అదే పేజీలో గల సూత్రంలో నారదుణ్ని ఒకరు, “మహాత్ములు పుణ్యక్షేత్రాలను ఎందుకు దర్శిస్తారు?” అని ప్రశ్నిస్తున్నారు. దానికి నారదుడు, “పుణ్యక్షేత్రాలను మరింత పవిత్రం చేయడానికి మహాత్ములు పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు” (గురువుగారు నవ్వుతూ) అని సమాధానమిస్తాడు. అదీ శ్లోకం!! అప్పుడనుకున్నాను “బాబా తలచుకుంటే మనం ఎక్కడున్నా సమాధానం ఇవ్వగలరు” అని. అందుకే మీరు ఎప్పుడైనా “ఏంటి గురువుగారు మీరు దూరంగా వెళ్లిపోతున్నారు, మేము ఏం చేయ్యాలి” అని అంటే, నేను ఎప్పుడూ చెబుతూ వుంటాను...“చింతవద్దు. బాబా మహిమాన్వితులు, మీకు మీ సమాధానాలు లభిస్తాయి.

భక్తుడు : కొందరు మహాత్ములు చేసిన విధంగా సాయిబాబా తాత్వికమైన ప్రబోధాలు చేయలేదు కదా! చేసారా?

**గురువుగారు**: లేదు, లేదు. ఆయన నుండి ఎవరూ అటువంటి వాటిని ఆశించలేదు. వాళ్లు ఆయన దగ్గరకు వెళ్లిన మరుక్షణం మహిమను చవిచూసారు. తమ అసహాయత ఎఱుకలోకి వచ్చి ఆయన సహాయం అర్థించి దానిని పొందారు. ఆ సహాయం పొందే క్రమంలో వారికి బోధ కూడా అందేది. కాబట్టి మీరు చూసే ప్రతి లీల, ప్రతి సంఘటన, ప్రతి మహిమ, మీరు చదివే ప్రతి అనుభవం ఓ సందేశాన్ని తెలియజేస్తుంది. కొంతమంది ఇతర మహాత్ములు అదే సందేశాన్ని వాచా బోధించారు.



# సమదృష్టి



మూర్తీభవించిన భగవద్గీతలా నిలిచిన కుంతీదేవి స్ఫూర్తిమంతమయిన కన్నులతో కృష్ణదేవుని దివ్య విగ్రహాన్ని తనివితీరా త్రాగుతూ, తాకుతున్నవేళ కలుగుతున్న దివ్యానుభూతిని అక్షరబద్ధంచేస్తూ ఇలా ఉచ్ఛరించసాగింది. “తండ్రీ! దేవుని ఎదుట నిలబడిన మనిషి ‘నాకు మించిన సన్నివేశాలు నా జీవితంలో రానీయకు ప్రభూ!’ అన్నట్లుగా చూస్తాడు. తనకు మించిన సన్నివేశాలు వస్తే, వాటిని కష్టాల పరంపరగా భావిస్తూ, ‘భగవాన్! ఏమిటి నన్నిలా కష్టాలపాలు చేస్తున్నావు?’ అని అనుకుంటూ ఆక్రోశిస్తాడు. ఇంత చేస్తున్నవాడు నీవైపు సూటిగా ఒక్కసారి చూడవచ్చు కదా! అదే చేయడతను. చేస్తే, అలా నీవైపు సూటిగా చూస్తే, నీ చూపుల నుండి అతనికందే సందేశమేమిటో చెప్పనా– ‘పిచ్చివాడా! నీకు మించిన సన్నివేశాలు రాకపోతే అసలు నీవెలా ఎదుగుతావు? నీకు మించిన సన్నివేశాలు రాకపోతే నాతో నీకు అవసరం ఏముంటుంది? నాతో నీకవసరం కలగనపుడు నా స్పర్శా, నా స్నేహం (సాన్నిధ్యం) నీకు ఎలా లభిస్తాయి? అవి లభించకుండా నీ వుండగలవా పోనీ? అందుకే అటు నీవు ఎదగడానికీ, ఇటు నేను నీకు అందడానికీ పనికి వచ్చేటందుకే, నీకు మించిన సన్నివేశాలను నీ జీవితంలో వచ్చేలాగున చూస్తున్నాను’ – అని. తండ్రీ! ఈ నా జీవితంలో నడిచిన సన్నివేశాలన్నీ అలాంటివే కదా! అందుకొరకు వచ్చినవే కదా! నీ సన్నిధిననుభవించేటందుకు, నీ వాళ్ళంగా మనగలిగేటందుకు లభించిన అవకాశాలే కదా!


తండ్రీ! ఈ సందర్భంగా ఇంకొక్కమాట చెప్పనా? సర్వుల యెడల, సకల సన్నివేశాలయెడల సమదృష్టితో సాగిపోవాలని కదా నీ సందేశం. అది నీనుండి నాకు ఎలా అనుభవానికివచ్చిందో ఒకింత చెబుతాను విను. నీ తల్లి అయిన దేవకీదేవి స్థితిగతులకూ, నా యొక్క స్థితిగతులకూ సన్నివేశాలలో పోలిక లేకపోవచ్చుగానీ, సారాంశంలో మాత్రం సామ్యమున్నది. ఇద్దరమూ, మానవశక్తికి మించిన సన్నివేశాలలో నిస్సహాయంగా నీవైపుకు చూస్తూ, నిలబడిపోయిన వారమే. మరి నీవు తగిన సమయం రాగానే ఆ తల్లిని ఎలా రక్షించావో, ఈ నన్ను కూడా అలాగే రక్షించావు. సమదృష్టికి ఇంతకంటే ఉదాహరణ ఏం కావాలి తండ్రీ! ఇలాంటి సమదృష్టి నీ అనుగ్రహవశాన నరునికి అలవడాలేగాని, ఇంకేమి కావాలి చెప్పు. ఇక అప్పుడు పరిమితత్త్వం ఉండదు. అజ్ఞానాంధకారం అసలుండదు. **తోటివారిని మనకన్నా వేరుగా చూడటమే కదా అజ్ఞానమంటే!** మన అవసరాలకు



కొండంత విలువనిచ్చి, తోటివారి అవసరాలను పట్టించుకోకపోవడమే కదా అజ్ఞానమంటే! మన అవసరాలు, మనకు సంబంధించిన వారి అవసరాలు ఎలాంటివో, మానవులందరి అవసరాలు అలాంటివే కదా! అని తెలిస్తే అంతకంటే కావలసిందేముంది? (ఇతరుల నుండి నేను ఏమి ఆశిస్తానో, ఇతరులతో నేను అలానే నడుచుకుంటాను-ప్రతిజ్ఞ) అలాంటి సమదృష్టి ఈ నాకు కూడా అలవడేటట్టుగానూ, అలవడిన ఆ సమదృష్టి అలా సర్వకాల సర్వావస్థలయందు ఒకే తీరున కొనసాగేటట్లుగానూ కరుణించు తండ్రీ! నీ నుండి ప్రసరించి, నా జీవితాన్ని నడిపించిన ఈ సమదృష్టి నా నుండి వ్యక్తమవుతూ, నా పరిసరాలను ప్రభావితం చేస్తున్న ఈ నీ సమదృష్టి పదికాలాలపాటు ఈ భూమిమీద తన ప్రభావాన్ని చూపించాలనీ, తరతరాల వారికి ఎప్పటికప్పుడు మేలుకొలుపు కలిగి, ఈ సమదృష్టి వారికి అందాలనీ, నీకు చెందినవారుగా, నీ వారుగా వారందరూ తమ తమ జీవితాలను నడపాలనీ, మేము రుచి చూచిన ఈ దివ్య వైభవాన్ని వారందరూ మరింతగా రుచి చూడాలనీ మనసారా కోరుకుంటున్నాను. ఏమిటో చెప్పలేను. నాకందరూ నా బిడ్డలలాగానే కనిపిస్తారు. ఇప్పుడు పుట్టి ఉన్నవారే కాదు. ఇక ముందు పుట్టబోయేవారు కూడా! పాండవులు నీ వెంట నడిచినట్లుగా అందరూ నీ వెంట నడవాలని నాకెప్పుడూ అనిపిస్తూ ఉంటుంది. ఆ అందరికీ ఒక సంకేతమేనేమో ఈ పాండవులు! ఒక తల్లిగా నీ సన్నిధిలో నాకు కలుగుతున్న అనుభూతి ఇది. అర్జునుడిని నీవు 'నరుడా! నరా!' అని పిలిచినపుడల్లా, నరులందరినీ ఉద్దేశించి పిలుస్తున్నట్లే ఉంటుంది నాకు. అతడికి నీవు ఏం ఉపదేశిస్తున్నా, నరులందరిలోనూ ఈ నరుడే నాకు కనిపించేటట్లుగా, ఆ అనుభూతి ఆచంద్ర తారార్కమూ కొనసాగేటట్లుగా అనుగ్రహించు తండ్రీ!

నరులలో కొందరు ఉన్నతమయిన వంశములలో జన్మించవచ్చు. కొందరు అపారమయిన శక్తియుక్తులతో అలరారవచ్చు. కొందరు అమితమయిన ధన సంపత్తితో తులతూగవచ్చు. ఇంకొందరు పాండితీ ప్రకర్షతో పరిమళించవచ్చు. అయితే వారిలో ఎవ్వరూ కూడా వాటిని చూసుకొని అహంకరించే స్థితికి దిగజారకూడదు. అలా అహంకరిస్తే వారు అంధులయిపోతారు. నిన్ను చూడలేరు. వాటిని చూచుకొని అహంకరించే బదులు, వాటిలో నిన్ను చూచి, వాటిని సద్వినియోగం చేయగలగడంలో వారు శ్రద్ధ పెట్టాలి. అవి తమకెందుకు ఈయబడ్డాయో, సృష్టిలోని తమ పాత్రపోషణలో వాటికి ఉన్న స్థానమేమిటో వారు తెలిసి మెలగాలి. 'భగవంతుడు మన పాత్ర పోషణకుగాను ఈ ఉన్నత జన్మనిచ్చాడు. ఈ శక్తియుక్తులనిచ్చాడు. ఈ సిరిసంపదలనిచ్చాడు. ఈ విద్యాగంధాన్ని





**వ్యక్తుల ద్వారానే ఆయన యొక్క దయ, కరుణ, రక్షణ, అత్యంత సహజంగా అందుతుంది.** "బాబా! డబ్బు అవసరం చాలా వుంది, చాలా కష్టాలలో వున్నాను!" అని బాబాకు చెప్పుకున్నాము. బాబాకు నైవేద్యం పెట్టి నిద్రపోయి, లేచేలోపున – బాబా దిండు కింద లక్షరూపాయలేమీ వుంచరు. ఆ సమయానికి ఎవరో వచ్చి 'ఈరకంగా చేస్తే మీ సమస్య పరిష్కారం అవుతుంది'అని చెపుతాడు. మనం ఆ విధంగా చేస్తే అన్నీ కలిసొచ్చి, పరిస్థితులు అనుకూలంగా మారి, అవసరం తీరుతుంది. బాబా అలా చేస్తారు తప్పితే ఇంద్రజాల, మహేంద్రజాల టక్కుటమార విద్యలేవీ ప్రదర్శించరు. ఇదే బాబా లీలలోని ప్రత్యేకత. **బాబా రక్షణ, అనుగ్రహం ఆకాశం నుండి ఊడిపడడమంటూ ఏమీ ఉండదు. ఏం జరిగినా అది తోటి వ్యక్తి నుండి, సాటి జీవులనుండి, మన చుట్టూవున్న పరిస్థితులనుండి జరుగుతుంది. ఆయన లీల ఎందుకలా ఉంటుందంటే,అన్నింటిలోనూ అందరిలోనూ ఉండేది, మాట్లాడేదీ బాబా అనే విషయం మనకు గుర్తింపులోకి రావడానికి.** ప్రాపంచికమైన వ్యవహారాలే కాదు అధ్యాత్మికమైన సమస్యలైనా అంతే. అందుకే ఆయన "నాకు వారసులెవరూ లేరు. నన్నాశ్రయించినవారికి నా సమాధి నుండే సమాధానమిస్తాను" అని చెప్పారు.

**గురువుగారు :** మనకి ఆధ్యాత్మిక సమస్య వచ్చింది. ధ్యానంలోనే ఒక సందేహం వచ్చింది. 'బాబా! దీనికి పరిష్కారం ఏమిటి? అని – మనస్ఫూర్తిగా, ఆర్తితో ప్రార్థిస్తే – ఎవరో దారినపోయే దానయ్య దీనికి సమాధానం చెప్పి పోతాడు. ఆ చెప్పి వెళ్లే వాళ్లకే మనకు జవాబిస్తున్నట్టు, మనకు మేలు చేస్తున్నట్టు తెలియదు. కానీ మన సమస్య మాత్రం పరిష్కారం అవుతుంది. బాబా దేహంతో వున్ననాడు కూడా ఇలానే జరిగేది. ఎవరైనా వచ్చి వేదాలలోనో, ఉపనిషత్తులలోనో ఒక ప్రశ్న వేసారనుకొండి బాబా స్వయంగా సమాధానం చెప్పేవారు కాదు. ఏ హరికథ జరిగే చోటుకో, ప్రవచనం జరిగే చోటుకో వెళ్ళి వినమని చెప్పేవారు. అక్కడకు వెళ్లి కూర్చోగానే – బాబాను అడిగిన ప్రశ్నకు సరిగ్గా సమాధానం వచ్చేది! ఆ ప్రవచనం చేసేవాడికి – బాబా ఫలానా మనిషిని ఫలానా ప్రశ్నతో పంపిస్తాడు అనే విషయమేమైనా తెలుసా? ఇంకొక తమాషా ఏమిటంటే బయలుదేరినవాడు నేరుగా అక్కడకు వెళ్లవచ్చు. మధ్యలో టీ త్రాగవచ్చు. మరేదైనా పనిచూసుకుని వెళ్లవచ్చు. ఎట్లయినా వెళ్లనీ ఎప్పుడయినా వెళ్లనీ వీడు వెళ్లేటప్పటికి అప్పుడే వీడి ప్రశ్నకు జవాబు మొదలవుతుంది. ఆ టైమ్ కేలిక్యులేషన్ చూడండి.

**గురువుగారు :** నేను పూండీకి వెళ్లకముందు వేదశాస్త్రాలనన్నిటినీ విపరీతంగా చదివేవాడిని. వాటిల్లో



మార్గంలో బొంబాయికి వెళ్లు" అని చెప్పారు.

అలా ఆ వ్యక్తి పూనా వెళ్లాడు. రైలు దిగీదిగగానే అతనికి ఒక కాటన్‌మిల్లుకు యజమాని అయినటువంటి ఒక వ్యక్తి తారసపడి ఇతనితో, నేను ఇప్పుడే నీ గురించి ఆలోచిస్తున్నాను అని చెబుతాడు. అతని మిల్లులో ఓ నెల రోజుల నుండి మేనేజర్ పోస్టు ఖాళీగా ఉంది. ఈ ఉద్యోగానికి సరైన వ్యక్తి ఎవరా అని ఆలోచిస్తూ వున్నాడు. మిల్లు యజమానికి ఈ వ్యక్తి ముందే తెలుసు. ఇతనైతే ఆ ఉద్యోగానికి సరిపోతాడు అనుకుంటాడు. కానీ మిల్లు యజమాని దగ్గర అతని చిరునామా కానీ ఇతరత్రా వివరాలు ఏవీ లేకపోవడంతో అతనిని సంప్రదించడం ఎలాగో తెలియక ఊరుకుంటాడు. కానీ అంత రద్దీగా ఉన్న రైల్వేస్టేషన్‌లో ఇతను దిగిన తక్షణం ఆ మిల్లు యజమాని సరిగ్గా అక్కడ వుండటం అప్పుడే అతనిని చూడటం జరిగాయి.

"నేను మీకోసమే చూస్తున్నాను! మీరు ఇప్పుడు ఏం చేస్తున్నారు?"

"నేను ప్రస్తుతం ఖాళీగా వున్నాను"

"అయితే మా మిల్లులో పనిచేయడానికి అంగీకరిస్తారా?"


"తప్పకుండా. సంతోషంగా"

"సరే మీరు రేపు బొంబాయికి రండి. నేనప్పటికి బొంబాయికి చేరుకుంటాను."

తరువాత ఇతను బొంబాయికి వెళ్లి, ఉద్యోగంలో చేరాడు. వాస్తవానికి అతను సేఠ్ అయ్యాడు. ఇదంతా ఒక్క వారంలో జరిగిపోయింది. మీరు ఇదంతా కేవలం యాదృచ్ఛికం అనుకుంటున్నారా? బాబా అతనికి ఊరికే "ఇంటికి వెళ్లు!" అని చెప్పి వుండి, ఇతను కాటన్‌మిల్లు యజమానిని బొంబాయిలో కలుసుకునుంటే అది వేరే సంగతి అయివుండేది. కానీ బాబా ఉద్దేశ్యపూర్వకంగా "పూనా మీదుగా వెళ్లు!" అని చెప్పారు. వీరిద్దరూ రైల్వేస్టేషన్‌లో కలవడం జరిగింది. ఆ వందలమంది మధ్యన క్షణకాలంలో ఒకరినొకరు తప్పిపోవడానికి అవకాశం ఉన్నప్పటికీ, అంతా పథకం ప్రకారం జరిగినట్లుగా ఖచ్చితంగా ఇతను దిగిన బోగీకి ఎదురుగానే ఆ మిల్లు యజమాని వున్నాడు.ఆ భక్తుడు ఎలా అనుభూతి చెందివుండవచ్చో ఆలోచించండి. కేవలం సాయిబాబా తనకు ఉద్యోగమిచ్చారు అనే అనుభవంతో పాటు ఈ మొత్తం విషయం ఎంత అద్భుతంగా రూపుదిద్దుకుందో అనే అనుభవాన్ని కూడా పొందుతాడు.

**గురువుగారు**: సాయిలీలలు ఎక్కడా ఆకాశం నుండి ఊడిపడే అద్భుతాలుగా జరగవు. **మన చుట్టూ**





అనుగ్రహించాడు. '**ఒకరికన్న మనం ఎక్కువ**' – అనే అజ్ఞానం నుండి 'అందరూ ఒక్కటే, అందరిగానూ ఉన్నది ఆ ఒక్కడే' – అన్న దివ్య దర్శనంలోనికి వారు అడుగుపెడతారు. **తోటి నరులలోనే కాదు. సమస్త జీవరాసులలోను దేవదేవుడయిన నిన్ను చూడగలగాలి.** 'నరులందరూ ఒక్కటే' – అన్న స్థితినుండి 'సమస్త జీవరాసులూ ఒక్కటే, సమస్త జీవరాసులుగానూ వ్యక్తమవుతున్నది ఆ ఒక్కడే!' – అన్న దివ్యానుభవం అందిరావాలి. ఆ దివ్యానుభవాన్ని నరజాతికి అందించేటందుకే నీవు నీ అవతార కార్యక్రమంలో వివిధ జీవుల రూపాలను కూడా ఎంచుకున్నావు. ఒక మత్స్యావతారం, ఒక కూర్మావతారం, ఒక వరాహావతారం – ఇవన్నీ ఏమిటి? 'ఆయా జీవరాసుల రూపాలలో నన్ను దర్శించి మెలగవలసింది' – అని హెచ్చరించడమే కదా! కనుక మానవుడు ముందు తోటి మానవులతో, ఆపైన సమస్త జీవరాసులతో శ్రుతి కుదుర్చుకోవాలి. అంతటా అన్నిటా నిన్ను చూడగలుగుతూ, స్వధర్మ నిర్వహణ రూపంలో నిన్ను అర్చిస్తూ, నీ తోడి తాదాత్మ్యస్థితిని అనుభవించగలగాలి. **అణువు మొదలు బ్రహ్మాండము వరకు ఉన్నది ఒకే వెలుగని అనిపించడం కాదు. అనుభవానికి రావాలి. అలా అనుభవానికి వస్తేనే నరజన్మకు సార్థకత.**

మనిషి మహాజ్ఞాని కావచ్చు. అనన్య చింతనతో నీ తోడి తాదాత్మ్యస్థితిని పొందుతూ ఉండవచ్చు. అయినప్పటికీ నిత్య జీవిత నిర్వహణలో ఎప్పుడు ఎలా ఉండాలో, ఎక్కడ ఎలా ఉండాలో అలాగే ఉండాలి. తనకీయబడిన పాత్రకు తగినట్లుగా వర్తించడం అతడికి బాగా చేత కావాలి. ఈ సందర్భంలో నాకో సన్నివేశం గుర్తుకు వస్తోంది. నీ చిన్నతనంలోని సన్నివేశమది. నీవు వెన్నముద్దలు దొంగలించే వేళ అది. వెన్నకోసం నీవు కలియబడుతున్నావు. 'అదేం పని' – అంటూ అచటి గోపిక నీతో కలబడుతున్నది. ఆమెకు నీపైన కోపం వచ్చింది. **తలచుకోవడమంటే అది నీ వైభవాన్ని స్మరించడమే అవుతుంది. మరి ఈ నేను నీకన్నా వేరుగా ఉన్నానా? లేక నీ లీలకోసం అలా ఉన్నట్లు కనిపిస్తున్నానా? (మన జీవితంలో బాబా యొక్క సత్సంగం అనేటు వంటిది ఒక భాగం కావడం కాదు, మన జీవితమే ఆయన యొక్క లీలాప్రబోధంలో భాగం కావాలి– శ్రీబాబూజీ) అల్లుడా! ఏమి నీ అల్లిక! తండ్రీ! నీ తోడి సాహచర్యంలో ఈ జీవిత నిర్వహణమే ఒక తపస్సని గ్రహించుకున్నాను. దేహంతో తపస్సు చేయడం చాలదు. జీవితమే తపస్సుగా సాగాలి. మనస్సునూ ఇంద్రియాలనూ నిలుపగలగడం చాలదు. జీవిత సన్నివేశాలతో నిన్ను అర్చించగలగాలి. విగ్రహాల రూపంలో నిన్ను ఆరాధించడం చాలదు. సృష్టిలోని సకల జీవరాసులను నీ సజీవ విగ్రహాలుగా ఆరాధించగలగాలి.** *(మిగతా 23వ పేజీలో)*



# అసమానమైన సాయి మహిమ

**గురువుగారు :** అందరూ బాబాను అద్భుతలీలలు చేసే వ్యక్తిగా భావిస్తారు. కానీ ఆయన ఎన్నడూ దేనినీ సృష్టించలేదు. (ఇంద్రజాలం చేయలేదు). అటువంటి వాటిని ఆయన చమత్కారాలు అన్నారు. "నేను చమత్కారాలు చేయన"ని స్పష్టంగా తెలిపారు కూడా.

**భక్తుడు :** మరి ఈ మానవాతీత చర్యలను ఆయన ఏమని పిలిచేవారు?

**గురువుగారు :** ఆయనకు సంబంధించినంతవరకు అది తల్లి తన బిడ్డలను సంరక్షించడంలాంటిది. మీరు వాటిని మహిమలని పిలుస్తామంటే ఫరవాలేదు. బిడ్డకు ఆకలివేసిన వెంటనే తల్లి ఎదనుండి పాలు వస్తాయి. అది ఒక అద్భుతం కాదా? బిడ్డకు అవసరమైనంత వరకు పాలు స్రవించి అవసరం (ఆకలి) తీరిన మరుక్షణం వాటంతటవే తగ్గిపోతాయి. ప్రతి తల్లి చేసే అద్భుతమే ఇది. ప్రతి బిడ్డ అనుభవమిది. ఇది చాలా సహజం. వీటి (మహిమల) పట్ల బాబా అనుభవం కూడా ఇలాగే ఉంటుంది. చాలా సహజంగా.


**భక్తుడు :** కానీ వీటితో మన అనుభవం అలా ఉండదు కదా! అలా అనుభూతి చెందుతామా?

**గురువుగారు :** అందుకే దానిని అద్భుతమంటున్నారు. నేను దానిని **సహజసిద్ధమైన మాతృసంరక్షణ** అంటాను. అనురాగమయి అయిన తల్లిలా ఆయన మన గురించి జాగ్రత్త తీసుకుంటున్నారు. మీరు మహిమ అని పిలిచేది సాయిబాబా వంటి సద్గురువులకు స్వాభావికమైన తల్లి సంరక్షణ వంటిది.

**భక్తుడు :** బాబా జీవితంలో మనం చాలా అద్భుతాలు చూస్తాం. వాటికి ఆయా వ్యక్తుల అవసరాలు తీర్చడమే కాకుండా మరే ఇతరమైన ఉద్దేశ్యం ఉందా...?

**గురువుగారు : దాదాపు బాబా చేసిన ప్రతి లీల, ఆ అనుభవం పొందిన వ్యక్తిలో పరివర్తనకు దారితీసేటటువంటి ప్రభావశీలతను కలిగి ఉంటుంది.** ఇతర మహాత్ములలో ఇది చాలా అరుదు. బాబా దగ్గర జరిగిన మహిమలు లేదా మానవాతీతం అని పిలువబడే చర్యలు ఓ **'పరివర్తనను తీసుకొచ్చే బోధను'** కలిగి వుండేవి. దీనిని కొంతవరకు బాబా జీవిత చరిత్రలో చూడవచ్చు. ఊరికే బాబా వద్ద అద్భుతలీలలను అనుభవించిన ఆ భక్తులలో ఎవరో ఒకరి స్థానంలో అలా మిమ్మల్ని ఊహించుకొని చూస్తే, మీరూ దానిని గమనించవచ్చు. ఈ విధంగా **బాబా జీవితచరిత్ర అంతా ఆయన ప్రబోధం.** నిజానికి ఆయన ముఖతా వెలువడిన ప్రత్యేకమైన బోధంటూ ఏమీ లేదు. బాబా తమ చర్యల ద్వారా బోధించారు. ఇక చమత్కారాల విషయానికి వస్తే అవి అనుభవించే వ్యక్తి





మనస్సును దిగ్భ్రమకు గురిచేస్తాయి. కానీ బాబా వద్ద జరిగే ఆ అద్భుతలీలలు ప్రబోధాత్మకంగా ఉండేవి. ఉదాహరణకు బాబా దగ్గరకు ఎవరైనా ధనం కోసం వస్తే వారికి ఊరికే అలా ఇచ్చేయడమో లేక 'ఫలానా చోటకు వెళ్ళు. అక్కడ ధనం దొరుకుతుంది' అని చెప్పడమో, లేక ఎవరో ఒకరు వచ్చి వారి చేతిలో డబ్బులు పెట్టడమో ఇలాంటివి జరగవు. ఆ ఏర్పాటు చాలా సహజంగా జరిగితే ఎలా వుంటుందో అలా చేస్తారు బాబా. కానీ అనుభవం పొందే వ్యక్తికి అంతకు మించింది ఏదో ఉందని తెలుస్తూ ఉంటుంది.

ఉదాహరణకు, బొంబాయిలో ఒక కాటన్ మిల్లులో పెద్ద మేనేజర్‌గా పనిచేస్తూ క్రమం తప్పకుండా శిరిడీ వచ్చే ఒక భక్తుడున్నాడు. ఒకానొక సందర్భంలో అతనికి యాజమాన్యంతో విభేదాలు తలెత్తి తన ఉద్యోగానికి రాజీనామా సమర్పించి నిరుద్యోగిగా ఉన్నాడు. ఇలా సుమారు ఓ సంవత్సరం గడిచింది. ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి అతని జీవనం కష్టసాధ్యమయింది. అతను ఒకరోజు, "నేను సమయాన్ని వృథా చేస్తూ బొంబాయిలో ఏం చేస్తున్నాను? కనీసం శిరిడీకన్నా వెళ్ళి మళ్ళీ ఏదైనా ఉద్యోగం వచ్చేదాకా బాబా సన్నిధిలో రెండుమూడు నెలలు ఉందాం" అని నిశ్చయించుకున్నాడు. దుర్భరమైన పేదరికాన్ని అనుభవిస్తున్నటువంటి ఆ సమయంలో అతను శిరిడీకి వచ్చాడు. అతను మసీదులోకి అడుగుపెడుతూ ఉండగానే బాబా, "ఆవో సేఠ్, ఆవో (ధనవంతులని సేఠ్ అంటారు)" అని ఆహ్వానించారు. ఆ పిలుపుకి ఆ వ్యక్తి కించపడ్డాడు. తనలో తాను, "నన్ను ఓ సేఠ్ (ధనవంతుడా) అని పిలిచి, బాబా కూడా నా పేదరికాన్ని అవహేళన చేస్తున్నారు. ఇప్పుడు నేను సేఠ్‌ను కాదు" అనుకుంటూ వెళ్ళి మసీదులో కూర్చున్నాడు. బాబా అతనిని "నీ కార్యక్రమం ఏమిటి?" అని అడిగారు. (గురువుగారు నవ్వుతూ) దానికి అతను "బాబా, నేను ఇక్కడ రెండు, మూడు నెలలు ఉండాలనుకుంటున్నాను" అని చెప్పాడు. "లేదు, బొంబాయికి వెళ్ళు" అని చెప్పి "తక్షణం బొంబాయికి బయలుదేరు" అన్నారు.ఆ మనిషి దిగ్భ్రాంతికి లోనయ్యాడు. "నేను ఇప్పుడే వచ్చాను. అంతలోనే బాబా నన్ను వెళ్ళిపొమ్మంటున్నారు! బాబా కూడా డబ్బున్నవాళ్ళనే పట్టించుకుంటారు. నేను పేదవాణ్ణి కాబట్టే బాబా నన్ను ఇక్కడ ఉంచదలచలేదు" అనుకున్నాడు. అప్పుడతను "సరే బాబా, మీ ఆదేశానుసారం నేను వెళతాను" అని చెప్పాడు. తరువాత అతనికి బాబా ఊదీ ఇస్తూ నిర్దిష్టంగా "పూనా మీదుగా వెళ్ళు!!" అని చెప్పారు. సామాన్యంగా ఎవరూ బొంబాయికి పూనా మీదుగా వెళ్ళరు.అది హాస్యాస్పదంగా వుంటుంది. ఎందుకంటే అది పూర్తిగా విరుద్ధమైన మార్గం. కానీ బాబా "ఈ